RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్

ప్రజల గొంతుక - నిజం కోసం..

ఆఫ్ ప్రజలు

విషవాయువుల గనిగా
జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్..
గంటకు 6 టన్నుల మీథేన్ విడుదల

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శనివారం, ఏప్రిల్ 25, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 19 | పేజీలు: 8 | వెల : రూ.1

# లిఖిత పూర్వక హామీ ఇవ్వండి

## ప్రభుత్వంతో జేఏసీ చర్చలు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, (వాయిస్‌టుడే)**

తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, ప్రత్యేక సీఎస్ వికాస్ రాజ్ కూడా హాజరయ్యారు.వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రులు, జేఏసీ నేతలు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు భరోసా ఇచ్చారు. ఏ కార్మికుడు కూడా ఆవేశంతో అనాలోచిత నిర్ణయం తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని జేఏసీ నేతలు పట్టుబట్టారు.కార్మికులు లేవనెత్తిన 32 డిమాండ్లలో 29 అంశాలకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రులు తెలిపారు. మిగిలిన

(మిగతా 2వ పేజీలో)

# శంకర గౌడ్ కుటుంబానికి ఉద్యోగం.. 10 లక్షలు

## రైతులను మరోసారి

# మోసగించకండి

### ::: మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్

సిద్దిపేట : కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు ల పై చిన్న చూపు తగదు గురువారం కురిసిన అకాల వర్షాల కు నష్ట పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి.

జిల్లా కలెక్టర్, జిల్లా నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. గురువారం వడగండ్ల వర్షాల కు పంట నష్టం పై ప్రభుత్వం కు నివేదిక పంపాలని అధికారులకు ఆదేశించిన హరీష్ రావు. రైతు బందు ఇవ్వక,పంట నష్టం పరిహారం ఇవ్వక అన్నదాత లను ఆగం చేస్తున్న ప్రభుత్వం గతం లో ముగ్గురు మంత్రులు వచ్చి దెబ్బ తిన్న పంటలను పరిశీలించిన నేటి వరకు ఒక్క రూపాయి పరిహారం అందించలేదు, ఐదు విడుతల్లో పంట నష్ట పరిహారం ఇవ్వకుండా రైతు లకు తీవ్ర అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. బడ్జెట్ లో పెట్టి పంట బీమా ఇవ్వకుండా రైతు లను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది. ఇప్పటికి

(మిగతా 2వ పేజీలో)

# పక్కా ప్లాన్‌తో కవిత

**హైదరాబాద్, ఏప్రిల్ 24 ( వాయిస్ టుడే )**

కల్వకుంట్ల కవిత.. మాజీసీఎం కేసీఆర్ తనయగా.. రాజకీయాల్లోకి అడుగు పెట్టిన ఆమె.. ఎంపీగా, ఎమ్మెల్సీగా వ్యవహరించారు. ఇక, ఆ పార్టీతో తెగతెంపులు చేసుకున్నాక.. రెండు రోజుల్లో కొత్తపార్టీకి కూడా రెడీ అయ్యారు. అయితే.. తండ్రి నుంచి తెచ్చుకున్న వారసత్వమో.. లేక స్వతహాగానే.. సంపాయించుకున్న పొలిటికల్ తెలివి తేటలో మొత్తంగా.. ఏదేమైనా.. పార్టీ పెట్టకుండానే.. రాజకీయంగా పరుగులు పెడుతున్నారు. ఏ క్షణాన ఏ పార్టీ నుంచి ఎవరికి స్వాగతం పలుకుతారో.. అన్న చర్చ తెరమీదకు వచ్చిందంటే.. కవిత దూకుడు ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు.ఖమ్మం జిల్లా నుంచి ఆదిలాబాద్ జిల్లా వరకు కూడా ఇటు బీఆర్ఎస్, అటు కాంగ్రెస్‌కు బలమైన కేడర్ ఉంది. నాయకులు కూడా ఉన్నారు. ఇదేసమయంలో అసంతృప్తితో రగిలిపోతున్న నాయకులకు కూడా కొదవలేని జిల్లాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అసంతృప్త నాయకులకు కవిత ఆహ్వానాలు పలుకుతున్నారు. ఖమ్మం జిల్లాలో పార్టీలు మారి.. బీఆర్ ఎస్‌లో చేరిన నాయకులు.. తర్వాత కాలంలో పెద్దగా గుర్తింపు పొందలేదు. గత ఎన్నికల్లో టికెట్లు కూడా కోల్పోయారు. ఇప్పుడు అలాంటి వారికి కవిత పెట్టబోయే పార్టీ తురుపు ముక్కగా మారింది. మరోవైపు.. కవితకు వీరే పెద్దదిక్కుగా కూడా మారుతున్నారు.ఆదిలాబాద్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే బోథ్ నియోజకవర్గానికి చెందిన రాథోడ్ బాపూరావు ఇటీవ లేకవిత సమక్షంలో

(మిగతా 2వ పేజీలో)

## ఆప్‌కు రాజ్యసభలో షాక్

# బీజేపీలో విలీనం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25, ( వాయిస్ టుడే )**

ఆమ్ ఆద్మీ పార్టీకి (ఆప్) రాజ్యసభలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ సీనియర్ నేత, ఎంపీ రాఘవ్ చద్దాతో పాటు మొత్తం ఏడుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. రాఘవ్ చద్దాతో కలిసి ప్రముఖ క్రికెటర్ హర్భజన్ సింగ్, స్వాతి మలివాల్, అశోక్ మిట్టల్ వంటి ముఖ్య నేతలు కూడా పార్టీ మారడం ఢిల్లీ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది.శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడిన రాఘవ్ చద్దా, ఆప్‌లోని పది మంది రాజ్యసభ సభ్యుల్లో ఏడుగురు సభ్యులం బీజేపీలో విలీనం కావాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. ఎంపీలు అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన రాఘవ్ చద్దా, తమ వర్గం బీజేపీలో విలీనం అవుతున్నట్లు అధికారికంగా వెల్లడించారు. "రాజ్యాంగంలోని

(మిగతా 2వ పేజీలో)

# ఆత్మహత్యలు చేసుకోవద్దు

### ::: రేవంత్ వినత

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ( వాయిస్ టుడే )**

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, ప్రభుత్వం త్వరలోనే చర్యలు తీసుకుంటుందన్నారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ఆయన ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని విషాదంలోకి నెట్టిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మిక నాయకులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ ఆర్టీసీ సమ్మెలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు పలు డిమాండ్లతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నర్సంపేట డిపో డ్రైవర్ కోల శంకర్‌గౌడ్ (55) చికిత్స పొందుతూ మృతి చెందారు. 80 శాతానికి పైగా కాలిన గాయాలతో హైదరాబాద్‌లోని అపోలో డీఆర్‌డీవో (ణ=ణూ) ఆసుపత్రిలో చేరిన ఆయన, పరిస్థితి విషమించడంతో శుక్రవారం తెల్లవారుజామున దాదాపు 3 గంటలకు తుదిశ్వాస విడిచినట్లు డాక్టర్లు తెలిపారు.ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతమయ్యాయి. ఈ క్రమంలో నర్సంపేట బస్టాండ్ ఎదుట జరిగిన ఆందోళనలో శంకర్‌గౌడ్ పాల్గొన్నారు. ఆర్టీసీ విలీనంపై ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన అందరూ చూస్తుండగానే తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. ఈ ఘటనతో అక్కడున్న కార్మికులు, ప్రయాణికులు సైతం ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.ప్రమాదం జరిగిన వెంటనే తోటి కార్మికులు ఆయన్ను వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే గాయాలు తీవ్రంగా ఉండటంతో, మెరుగైన వైద్యం కోసం అక్కడి నుండి హైదరాబాద్‌కు తరలించారు. డాక్టర్లు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. శంకర్‌గౌడ్ మృతితో నర్సంపేటలో విషాద ఛాయలు అలముకున్నాయి. తమ హక్కుల కోసం పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన డ్రైవర్ మృతి పట్ల ఆర్టీసీ కార్మిక సంఘాలు తీవ్ర దిగ్భ్రాంతిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

# హెచ్‌సీఏ అక్రమాలపై హైకోర్టు సీరియస్.. సిట్ దర్యాప్తునకు ఆదేశం

**సీబీసీఐడీలోని సిట్‌తో విచారణ జరపాలని స్పష్టం**

**జస్టిస్ నవీన్‌రావు పర్యవేక్షణలో హెచ్‌సీఏ పాలన**

**అవినీతి జరిగితే కోర్టులు జోక్యం చేసుకుంటాయని వ్యాఖ్య**

### తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు..

# హోం శాఖ కార్యదర్శిగా శిఖా గోయల్

**తదుపరి డీజీపీగా సీవీ ఆనంద్ వస్తారన్న ఊహాగానాలు**

**ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి ఏప్రిల్ 30న పదవీ విరమణ**

**మరో ఆరుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం**

**మల్కాజ్‌గిరి కొత్త పోలీస్ కమిషనర్‌గా బి. సుమతికి బాధ్యతలు**

వాయిస్ ఆఫ్ ప్రజలు

శనివారం, ఏప్రిల్ 25, 2026

# లిఖిత పూర్వక హామీ ఇవ్వండి

మూడు అంశాలపై అధ్యయనం కోసం కొంత సమయం కావాలని అన్నారు. అయితే ఏయే డిమాండ్లు ఎప్పటిలోగా అమలు చేస్తారో లిఖితపూర్వక హామీ ఇవ్వాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

### శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షలు, ఉద్యోగం

ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం రూ. 10 లక్షల పరిహారం ప్రకటించింది. స్థానిక ఆర్డీవో ఉమారాణి ఆయన మృతదేహానికి ఈరోజు నివాళులర్పించారు. అనంతరం ఈ ప్రకటన చేశారు. పరిహారంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వ్యక్తిగతంగా రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు.

### శవ రాజకీయాలు వద్దు

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషాదాన్ని రాజకీయంగా వాడుకోవడం సరికాదని ఆయన అన్నారు. శంకర్ గౌడ్ మరణం అత్యంత బాధాకరమని, ప్రభుత్వం ఆయన కుటుంబానికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా బాధిత కుటుంబాన్ని కలిసి ఆదుకుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.మరోవైపు, కేంద్ర మంత్రి హోదాలో ఉండి బండి సంజయ్ శవ రాజకీయం చేస్తున్నారని, కార్మికులను రెచ్చగొట్టి నర్సంపేటలో ఉద్రిక్తతలకు కారణమవుతున్నారని దయాకర్ ఆరోపించారు. గతంలో సమ్మె చేసిన ఆర్టీసీ కార్మికుల పట్ల అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా వ్యవహరించిందో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. క్షుద్ర రాజకీయాలు చేసే పార్టీలను నమ్మవద్దని, ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, కార్మికులు ఎవరూ తొందరపడవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

### బీఆర్ఎస్ నేతల అరెస్ట్

రంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళుతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో అరెస్టు చేశారు.మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారిని రఘునాథపల్లి పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌కు పెద్ద ఎత్తున చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నర్సంపేట వెళుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను స్టేషన్ ఘనపూర్ పోలీసులు మార్గమధ్యంలో ఆపి, అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఇదిలా ఉండగా, నర్సంపేటలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపో వరకు తీసుకువెళ్లడానికి కార్మికులు ప్రయత్నించారు. డిపో వద్ద ఆయనకు నివాళులు అర్పిస్తామని వారు తెలిపారు. అయితే అందుకు పోలీసులు నిరాకరించారు. దీంతో పోలీసులు, కార్మికుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది.శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపోకు తరలించి, కార్మికులు ఆయనను కడసారిగా చూసి నివాళులు అర్పిస్తామని చెబుతుంటే పోలీసులకు వచ్చిన ఇబ్బంది ఏమిటని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఆయన వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు, కార్మికుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. 22 ఏళ్లకు పైగా నర్సంపేట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న శంకర్ గౌడ్ మృతదేహానికి కార్మికులు డిపో వద్ద నివాళులు అర్పిస్తేనే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు.

# శంకర గౌడ్ కుటుంబానికి ఉద్యోగం..10 లక్షలు

వరంగల్, ఏప్రిల్ 24, ( వాయిస్ టుడే ) : తెలంగాణ ఆర్టీసీ సమ్మెలో భాగంగా ఆత్మహత్యకు పాల్పడిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున భారీ ఆర్థిక సాయం ప్రకటించారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటలో శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులర్పించిన ఆర్డీవో బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. దీంతో పాటు శంకర్ గౌడ్ కుమారుడికి ఆర్టీసీలో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తన వ్యక్తిగత తరఫున మరో రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేస్తామని ప్రకటించి, ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.మరోవైపు, తమ డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె నేటికి మూడో రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల వద్ద కార్మికులు ధర్నాలు, నిరసన కార్యక్రమాలతో హోరెత్తిస్తున్నారు. ఈ క్రమంలో పలు చోట్ల పోలీసులకు, కార్మికులకు మధ్య ఘర్షణలు జరిగి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి, అనేక మంది కార్మికులను పోలీసులు అరెస్ట్ చేశారు. సమ్మె కారణంగా ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రైవేట్ మరియు ఎలక్ట్రిక్ బస్సులను ప్రత్యామ్నాయంగా నడుపుతోంది. తాత్కాలిక పద్ధతిన డ్రైవర్లు, కండక్టర్లను నియమించి బస్సు సర్వీసులను కొనసాగిస్తున్నారు.సమ్మెను విరమింపజేసేందుకు ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారుల కమిటీతో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు

రెండో దఫా చర్చలు జరుపుతున్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజు, దాన కిషోర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిలతో కూడిన ఈ కమిటీ, కార్మికులు లేవనెత్తిన 32 ప్రధాన అంశాలపై చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చల ఫలితాలపైనే సమ్మె భవిష్యత్తు ఆధారపడి ఉండటంతో అటు కార్మికులు, ఇటు సామాన్య ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### ముత్తోజిపేటలో ఉద్రిక్తత..

నర్సంపేట డిపోకు శంకర్ గౌడ్ మృతదేహాన్ని తరలించేందుకు కుటుంబ సభ్యులు, కార్మికులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. అనుమతి కోసం కుటుంబీకులు ప్రాధేయపడినా ఫలితం లేకపోయింది. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయగా, బీఆర్ఎస్ శ్రేణులు, కార్మికులు పోలీసు వాహనాన్ని అడ్డుకోవడంతో తోపులాట జరిగి ముత్తోజిపేటలో గందరగోళం ఏర్పడింది. పరిస్థితి విషమించడంతో అదనపు బలగాలు మోహరించాయి.

### సమ్మెల్లో పాల్గొని ఆత్మహత్యాయత్నం..

తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే ప్రధాన డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు చేపట్టిన సమ్మెలో శంకర్ గౌడ్ చురుగ్గా పాల్గొన్నారు. అయితే, ప్రభుత్వం ఈ డిమాండ్‌పై సానుకూలంగా స్పందించకుండా కాలయాపన చేస్తోందని ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. నర్సంపేట డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న ఆయన, తోటి కార్మికుల భవిష్యత్తు మరియు సంస్థ మనుగడపై ఆందోళన చెంది, ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఆత్మహత్యే శరణ్యమని భావించారు. ఈ క్రమంలో నర్సంపేట బస్టాండ్ ఎదుట కార్మికులు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలో శంకర్ గౌడ్ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకున్నారు. సుమారు 80 శాతానికి పైగా తీవ్రమైన కాలిన గాయాలతో హైదరాబాద్‌లోని అపోలో డీఆర్‌డీవో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన పరిస్థితి విషమించి శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం జరిగిన ఈ పోరాటంలో ఆయన తీసుకున్న ఈ తీవ్ర నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా విషాదాన్ని నింపడమే కాకుండా సమ్మెను మరింత ఉధృతం చేసింది.

# పక్కా ప్లాన్‌తో కవిత

జాగృతి కండువా కప్పుకొన్నారు. నిజానికి సీనియర్ నాయకుడిగా పేరున్న బాపూరావుకు.. గిరిజన సామాజిక వర్గంలో బలమైన కేడర్ ఉంది. గతంలో కాంగ్రెస్ తర్వాత.. బీఆర్ ఎస్.. గత ఎన్నికలకు ముందు బీజేపీ లో చేరిన ఆయన.. తిరిగి మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చారు. పార్టీ అధికారంలో ఉన్నా.. కూడా ఆయనకు గుర్తింపు లేదన్న కారణంతో.. ఇప్పుడు కవిత కు జై కొట్టారు. ఇలాంటి వారి వల్ల తన పార్టీతొందరగా పుంజుకుంటుందన్న ఉద్దేశంతో కవిత సైతం ఆయనకు స్వాగతం పలికారుఈయన ఒక్కరే కాదు.. జిల్లాలోని పలువురు మాజీ బీఆర్ ఎస్ నాయకుల నుంచి ప్రస్తుత కాంగ్రెస్ నాయకుల వరకు కూడా కవిత ఇంటికి క్యూకట్టారని జాగృతి నాయకులు చెబుతున్నారు. ఇక, ఖమ్మంలో మాజీ ఎమ్మెల్యే.. ఒకప్పుడు కాంగ్రెస్‌లో ఉండి.. తర్వాత బీఆర్ ఎస్‌లోకి చేరిన ఉపేంద్రరెడ్డి సైతం కవితకు టచ్‌లోకి వచ్చారు. ఈయన కూడా బలమైన కేడర్ ఉన్న నాయకుడే. పార్టీ ప్రారంభం కాగానే..కండువా కప్పుకొనేందుకు రెడీ అయ్యారు. ఇక, ఈయనతో పాటు.. ఖమ్మానికి చెందిన సీనియర్‌నాయకుడు, మాజీ మంత్రి ఒకరు రెడీగా ఉన్నారన్న చర్చ సాగుతోంది.పార్టీ ప్రారంభించనున్న వేదికపైనే కవిత బలమైన 10 మంది నాయకులకు కండువా కప్పేలా ప్లాన్ చేశారని జాగృతి నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం వారితో చర్చలు కూడా పూర్తయ్యాయని, పార్టీ ఆవిర్భావం రోజు.. వారికి వేదికపైనే తీర్థం ఇవ్వనున్నారని అంటున్నారు. వీరిలో కాంగ్రెస్.. బీఆర్ ఎస్ నాయకులు కూడా ఉన్నారని చెబుతున్నారు. మొత్తంగా.. కేసీఆర్ తనయ.. తన రాజకీయ వ్యూహాలను చాలా సైలెంట్‌గా ముందుకు తీసుకువెళ్తున్నారు. అదేసమయంలో దూకుడుగా కూడా వ్యవహరిస్తున్నారు.

### ఐదు లక్షల మంది కోసం ప్లానింగ్

తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి కల్వకుంట్ల కవిత రంగం సిద్ధం చేశారు. అత్యంత పక్కా ప్రేమ్‌వర్క్ , వ్యూహాత్మక పబ్లిసిటీతో ఆమె తన కొత్త రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ నెల 25న మేడ్చల్ వేదికగా జరగనున్న పార్టీ ఆవిర్భావ సభను మునుపెన్నడూ చూడని రీతిలో నిర్వహించేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ చూసినా కవిత భారీ కటౌట్లు, హోర్డింగ్‌లు కనిపించేలా చేస్తున్నారు. నేటి తరం రాజకీయాల్లో పబ్లిసిటీ పవర్ ఎలాంటిదో తెలుసు కాబట్టి అలాగే ముందడుగు వేస్తున్నారు.తన కొత్త పార్టీ అస్తిత్వాన్ని చాటుకోవడానికి కవిత మేడ్చల్ ఆవిర్భావ సభను ఒక ప్రతిష్టాత్మక వేదికగా ఎంచుకున్నారు. గత వారం జరిగిన కేసీఆర్ జగిత్యాల సభ కంటే రెట్టింపు జనాభాను సమీకరించాలని ఆమె లక్ష్యంగా పెట్టుకున్నారు. సుమారు ఐదు లక్షల మందికి పైగా జనాన్ని సమీకరించేలా నియోజకవర్గాల వారీగా బాధ్యతలు పంపిణీ చేశారు. ఖర్చుకు వెనుకాడకుండా, అత్యంత భారీ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సభ ద్వారా తన రాజకీయ సత్తాను చాటి, రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని ఆమె భావిస్తున్నారు.పార్టీ ప్రకటనకు సమయం దగ్గర పడుతున్నా, ఇప్పటివరకు పార్టీ పేరు కానీ, జెండా రూపకల్పన కానీ లీక్ కాకుండా అత్యంత రహస్యంగా ఉంచడం కవిత వ్యూహ చాతుర్యానికి నిదర్శనం. సభ వేదికపైనే పేరును ప్రకటించడం ద్వారా అటు మీడియాలో, ఇటు ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగేలా ప్లాన్ చేశారు. కేవలం భావోద్వేగాలతో కాకుండా, పక్కా కార్యాచరణ, విధివిధానాలతో ఈ పార్టీ రాబోతోందని భావిస్తున్నారు. బంధుత్వాల కంటే సిద్ధాంతాలకే పెద్దపీట వేస్తానని ఇప్పటికే సంకేతాలు ఇవ్వడం ద్వారా తన ప్రయాణం స్వతంత్రంగా ఉండబోతోందని ఆమె స్పష్టం చేశారు.రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వ్యక్తిగత అనుబంధాల కంటే ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని కవిత భావిస్తున్నారు. ఇప్పటికే పలు సందర్భాల్లో కేసీఆర్ అనుసరించిన

కొన్ని విధానాలను ఆమె తప్పుపట్టడం ద్వారా తన గళం భిన్నంగా ఉంటుందని నిరూపించుకున్నారు. ఆవిర్భావ సభలో ఆమె చేసే ప్రసంగం కేవలం కాంగ్రెస్, బీజేపీలకే కాకుండా, బీఆర్ఎస్ శ్రేణులకు కూడా ఒక బలమైన సందేశాన్ని ఇచ్చేలా ఉంటుందని తెలుస్తోంది. తన తండ్రి నుంచి వారసత్వాన్ని కాకుండా, తనకంటూ ఒక సొంత ముద్ర వేసుకుని, తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా ఎదగాలనుకుంటున్నారు. ఆమె ప్రయత్నాలు ఏ స్థాయిలో ఫలిస్తాయో చూడాల్సి ఉంది.

# ఆప్‌కు రాజ్యసభలో షాక్ బీజేపీలో విలీనం

నిబంధనలకు అనుగుణంగా, రాజ్యసభలోని ఆప్ సభ్యుల్లో మూడింట రెండొంతుల మంది బీజేపీలో విలీనం కావాలని నిర్ణయించుకున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. "నేను ఆప్ కార్యకలాపాలకు దూరం కావడానికి గల కారణం ఇప్పుడు బయటపెడుతున్నాను... వారి నేరాల్లో నేను భాగం (ఆప్ అధిష్ఠానం) కావాలనుకోలేదు.. అందులో భాగం కాలేదు కాబట్టే మెప్పు పొందలేకపోయాను.. మా ముందు రెండే మార్గాలు కనిపించాయి.. ఒకటి రాజకీయాల నుంచి వైదొలగడం.. రెండు మా అనుభవాన్ని ఉపయోగించి సానుకూల రాజకీయాలు చేయడం.. అందుకే మేము రెండోది ఎంచుకుని. బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నాం " అని రాఘవ్ చద్దా అన్నారు."ఆమ్ ఆద్మీ పార్టీ తన సూత్రాలు, నైతిక విలువలు, ఆదర్శాల నుంచి పక్కకు తప్పుకుంది. అది దేశం కోసం గానీ, దేశ నిర్మాణం కోసం గానీ కాకుండా, కేవలం తన స్వప్రయోజనాల కోసమే పనిచేస్తుంది. మీలో చాలామంది ఈ విషయం నాకు చెప్పారు.. నేను తప్పుడు పార్టీలో ఉన్న సరైన వ్యక్తిని అని నాకు కూడా అనిపించింది" అని పేర్కొన్నారు.తనతో పాటు స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, రాజిందర్ గుప్తా, విక్రమ్ సింహ్ సాహ్నీలు బీజేపీలో చేరుతారని తెలిపారు. రాజ్యసభలో మొత్తం 10 మంది ఆప్ సభ్యులుండగా.. మా ఏడుగురం కలిసి ఉన్నామని ఆయన చెప్పారు. ఆప్ పార్లమెంటరీ పార్టీ విలీనం కోరుతూ తాము సంతకాలు చేసిన లేఖలను రాజ్యసభ ఛైర్మన్‌కు సమర్పించినట్టు యువ ఎంపీ వెల్లడించారు.ఈ పరిణామంతో రాజ్యసభలో



### బీజేపీ బలం మరింత పెరగనుంది.

ప్రస్తుతం బీజేపీ 106 మంది సభ్యులతో పెద్దల సభలో అతిపెద్ద పార్టీగా కొనసాగుతోంది. తాజాగా ఆప్ నుంచి ఏడుగురు ఎంపీల చేరికతో బీజేపీ బలం 113కి పెరగనుంది. అంతేకాదు, మిత్రపక్షాలతో కలిపి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి బలం 125కి చేరుతుంది.కొన్ని రోజుల క్రితమే రాఘవ్ చద్దాను రాజ్యసభలో పార్టీ డిప్యూటీ లీడర్ పదవి నుంచి ఆప్ అధిష్ఠానం తొలగించింది. ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించింది. అయితే, ఇప్పుడు చద్దాతో పాటు ఆ కొత్త డిప్యూటీ లీడర్ అశోక్ మిట్టల్ కూడా బీజేపీలో చేరనుండడం గమనార్హం. పార్టీతో విభేదాల నేపథ్యంలో ఇటీవల చద్దా తన పార్లమెంటరీ పనితీరును వివరిస్తూ ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఈ తాజా పరిణామంతో ఆప్‌లో అంతర్గత సంక్షోభం తీవ్రస్థాయికి చేరినట్లు స్పష్టమవుతోంది.టీవలే రాజ్యసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి చద్దాను కేజ్రీవాల్ తొలగించారు. ఇది జరిగిన కొన్ని రోజులకే చద్దా పార్టీ మారడం సంచలనంగా మారింది. ఈ సందర్భంగా రాఘవ్ చద్దా కీలక వ్యాఖ్యలు చేశారు. "నేను నా జీవితంలోని 15 ఏళ్లను ఆప్‌కు అంకితం చేశారు. కానీ ఆ పార్టీ నేడు అవినీతి పరుల చేతుల్లో ఉంది. నేను ఇన్నాళ్లూ తప్పుడు పార్టీలో ఉన్న సరైన వ్యక్తిని. ఇప్పుడు పార్టీకి దూరమై, ప్రజలకు దగ్గరవాలని నిర్ణయించుకున్నాను. మోదీ, అమిత్ షా నాయకత్వంలో పనిచేస్తాం" అని చద్దా కుండబద్దలు కొట్టారు. రాఘవ్ చద్దాకు కేబినెట్ బెర్త్ దక్కే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది.

### ఆప్ రియాక్షన్

రాఘవ్ చద్దా ఆరోపణలపై ఆప్ సీనియర్ నేత సంజయ్ సింగ్ స్పందించారు. పార్టీ చద్దాకు అన్ని ఇచ్చిందని అన్నారు. అయినా తన స్వార్థం కోసం బీజేపీలో చేరుతున్నారని విమర్శించారు. పంజాబ్ ప్రజలకు చద్దా ద్రోహం చేశారని మండిపడ్డారు.

# రైతులను మరోసారి మోసగించకండి

వడగండ్ల వానలతో ఐదు సార్లు,ఒక సారి తుఫాన్ తో పంట నష్టం జరిగింది ఆరు విడుతల్లో పంట నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపు చూడటం పై మండిపడ్డ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.రైతులు అధైర్య పడొద్దు..మీకు అండగా నేను ఉన్న గురువారం కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వాన లతో జరిగిన పంట నష్టం పై మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేసారు. అన్నదాతలు ఆందోళన చెందొద్దు అధైర్య పడొద్దని రైతులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. జరిగిన నష్టం పై జిల్లా కలెక్టర్, జిల్లా మరియు నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. సిద్దిపేట అర్బన్ మండలం లో ఎక్కువ నష్టం జరిగిందని తన దృష్టి కి వచ్చిందని, సిద్దిపేట నియోజకవర్గం ఎక్కడెక్కడ పంట నష్టం జరిగిందో అయ గ్రామాల్లో క్షేత్ర స్థాయి లో నష్ట పోయిన పంటను పరిశీలించి ప్రభుతత్వానికి నివేదిక పంపాలని ఆదేశించారు. అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంట నేల పాలయిందని రైతు లు ఆందోళన లో ఉన్నారని రైతు లను అదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు

# హెచ్‌సీఏ అక్రమాలపై హైకోర్టు సీరియస్.. సిట్ దర్యాప్తునకు ఆదేశం

## సీబీసీఐడీలోని సిట్‌తో విచారణ జరపాలని స్పష్టం

## జస్టిస్ నవీన్‌రావు పర్యవేక్షణలో హెచ్‌సీఏ పాలన

## అవినీతి జరిగితే కోర్టులు జోక్యం చేసుకుంటాయని వ్యాఖ్య

హైదరాబాద్ : హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ)లో చోటుచేసుకున్న అవకతవకలపై తెలంగాణ హైకోర్టు దర్యాప్తునకు ఆదేశించింది. ఈ వ్యవహారంపై సీబీసీఐడీ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇకపై హెచ్‌సీఏ కార్యకలాపాలను జస్టిస్ నవీన్‌రావు నేతృత్వంలోని అపెక్స్ కౌన్సిల్ పర్యవేక్షించాలని తన ఆదేశాల్లో పేర్కొంది. హెచ్‌సీఏలో జరుగుతున్న అక్రమాలపై సఫిల్‌గూడ క్రికెట్ క్లబ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జస్టిస్ నగేష్ భీమపాక కీలక వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీఏకు స్వయం ప్రతిపత్తి ఉన్నంత మాత్రాన న్యాయవ్యవస్థ పరిధి నుంచి తప్పించుకోలేదని తేల్చి చెప్పారు. అవినీతి, అక్రమాలు జరిగినప్పుడు పారదర్శకత కోసం కోర్టులు కచ్చితంగా జోక్యం చేసుకుంటాయని ఆయన పేర్కొన్నారు. దర్యాప్తునకు హెచ్‌సీఏ అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలతో హైదరాబాద్ క్రికెట్ సంఘంలోని వ్యవహారాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

# విషవాయువుల గనిగా జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్.. గంటకు 6 టన్నుల మీథేన్ విడుదల

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్.. విషవాయువుల గనిగా మారిందని, ఇది హైదరాబాద్ నగరానికి పెను ముప్పుగా పరిణమించిందని ఓ అంతర్జాతీయ నివేదిక హెచ్చరించింది. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా (లాస్ ఏంజెలెస్) సాఫ్ట్ మీథేన్ ప్రాజెక్టులో భాగంగా జరిపిన పరిశీలనలో ఈ యార్డ్ నుంచి గంటకు 5.9 టన్నుల మీథేన్ గ్యాస్ వెలువడుతున్నట్లు తేలింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మీథేన్ ఉద్గారాలు వెలువడుతున్న 25 ప్రాంతాల్లో జవహర్‌నగర్ నాలుగో స్థానంలో నిలవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ యార్డ్ వల్ల తమ ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని స్థానికులు ఏళ్లుగా చేస్తున్న ఆరోపణలకు ఈ నివేదిక బలం చేకూర్చింది. నిపుణుల అంచనా ప్రకారం జవహర్‌నగర్ నుంచి వెలువడుతున్న మీథేన్ ఉద్గారాలు... ఏకకాలంలో 10 లక్షల కార్లు ప్రయాణించినా లేదా 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి బొగ్గును మండించినా వెలువడే కాలుష్యంతో సమానం. ఈ జాబితాలో ముంబైలోని ఓ డంపింగ్ యార్డ్ గంటకు 4.9 టన్నుల మీథేన్‌తో 12వ స్థానంలో ఉంది. వ్యర్థాల నిర్వహణ శాస్త్రీయంగా జరుగుతోందంటూ జీహెచ్ఎంసీ, రాంకీ ఎన్విరో సంస్థలు చేస్తున్న ప్రకటనలు పూర్తిగా అవాస్తవమని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుతం నగరంలోని మూడు కార్పొరేషన్ల నుంచి రోజూ సగటున 9,600 టన్నుల చెత్త జవహర్‌నగర్‌కు చేరుతోంది. అయితే, అక్కడ ఉన్న యంత్రాల సామర్థ్యం రోజుకు కేవలం 1000 నుంచి 1200 టన్నుల చెత్తను మాత్రమే వేరు చేయగలదు. దీంతో తడి, పొడి చెత్తను వేరు చేయకుండానే కుప్పలుగా పోస్తున్నారు. ఫలితంగా యార్డులో నిత్యం 80 వేల నుంచి లక్ష టన్నుల చెత్త పేరుకుపోయి, దాని నుంచి భారీగా మీథేన్ గ్యాస్ విడుదలవుతోంది. ఈ మీథేన్ వాయువు కార్బన్ డయాక్సైడ్ కంటే 25 రెట్లు అధికంగా భూతాపానికి కారణమవుతుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల గాలిలో ఆక్సిజన్ తగ్గి తలతిరగడం, శ్వాస సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. మీథేన్‌కు మండే స్వభావం ఉండటంతో భారీ అగ్నిప్రమాదాలు జరిగే ముప్పు కూడా పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# మోసపూరిత అబద్ధపు పునాదులపై వెలిసిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 24(వాయిస్ టుడే ) : జీడిమెట్ల బస్ డిపో ముందు ఆర్టిసి కార్మికులు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి సంఘీభావం తెలియజేసిన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రభుత్వ మొండి వైఖరీ తో ఆత్మహత్య చేసుకున్న ఆర్టిసి డ్రైవర్ శంకర్ గౌడ్ కు నివాళులు అర్పించి మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టిసి డిమాండ్ లు న్యాయమైన డిమాండ్లు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పెద్దలు కేసిఆర్ ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి గెజిట్ ను రీలీజ్ చేశారని, కానీ ఇప్పటి కాంగ్రెస్ రేవంత్ సర్కార్ ఆర్టీసీ విలీన ప్రక్రియను అమలు చేయకుండా కావాలనే నిర్లక్ష్యం చేస్తూ కార్మిక, కర్షకులతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో రేవంత్ రెడ్డి ఆర్టిసి అంశంలో డిజిల్ పై జిఎస్టీ ఎత్తివేస్తేనే సంవత్సరానికి700 కోట్ల లాభం చేకూరుతుందని చెప్పి దాని అమలును అడ్డుకుని ఆర్టిస్టు కార్మికులతో, కుటుంబాలతో ఆడుకుంటూ ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.

రాష్ట్రంలో ఆర్టిసి కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, మహిళలు, యువత ఇలా ఏ ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం పట్ల సంతోషంగా లేరన్నారు. ఇవ్వాల్సిన బకాయిలు అడిగితే మీరు నన్ను కోసుకున్నా నా దగ్గర ఒక్క రుపాయి లేదని అబద్ధాలు మాటలతో కాలం వెల్లదీస్తూ, హైదరాబాద్ లో లేని నగరం సృష్టించేందుకు వేలకోట్లు, మూసి ప్రక్షాళన పేరిట 1.50లక్షల కోట్లు వెచ్చిస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ సర్కార్ లో రేవంత్ రెడ్డి తన సీటు కాపాడుకునేందుకు ఇప్పటికే 70సార్లు డిల్లీకి మూతాలు మోస్తూ తన సియం సీటును కాపాడుకుంటూ తను మోజుపడ్డ మిస్ యూనివర్స్ అందాల పోటీలు,తన మోజు తీర్చుకునేందుకు మెస్సీతో కలిసి ఆడే పుట్ బాల్ ఆటలకు వందల కోట్లు వెచ్చిస్తున్నారే తప్ప కార్మికులు,కర్షకులు,రైతుల పట్ల ఏమాత్రం ప్రేమ లేదని విమర్శించారు.ఏదేమైనా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో సియం హోదాలో ఘోరంగా విఫలమైన సియంగా అఫఖ్యాతిని మూట గట్టుకున్నాడు సీఎం రేవంత్ రెడ్డి.ఏది ఏమైనా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అన్ని వాగ్దానాల హమీలు నేరవేర్చే వరకు తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేసి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందేందుకు కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్, సిఐటీయూ రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, మంత్రి సత్యనారాయణ, జగన్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు వాటర్ వర్క్స్ మరియు యు జి డి సమస్యలపై కలిసిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 24(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పలు కాలినీలు ఆదర్శ్ నగర్, శ్రీ వృద్ధి ఎంక్లేవ్, మెట్కన్ గూడా విలేజ్, బాలాజీ లేఔట్, శ్రీరామ్ నగర్,సాయి సువిధ అపార్ట్మెంట్స్, హంసరాజ్ ఎన్క్లేవ్, అయ్యప్ప కాలిని, కైసర్ నగర్, గాలి పోచమ్మ బస్తి తో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు నూతన మంచినీటి కనెక్షన్లు, కాలనీలలో నూతన పైప్ లైన్లు నిర్మాణం, లో ప్రెషర్ ద్వారా వాటర్ స్వరూపరాలు అంతరాయం ఏర్పడడం వంటివి మరియు ఇతర మౌలిక వసతుల కల్పనపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు కలిసి వారి సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా వాటర్ వర్క్స్ ద్వారా చేపట్టే సుమారు 50 కోట్ల నిధులకు సంబంధించి పూర్తి వివరాల కాపీని మంత్రివర్యులకు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అందజేయడం జరిగింది..

ఈ సందర్భంగా మంత్రి పూర్తి వివరాలను లిమాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ నుంచి తీసుకొని సంబంధిత వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి వెనువెంటనే మాట్లాడి ఈ పనులకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి టెండర్ దశలో ఆగిన పనులను వెంటనే సంబంధిత అధికారులు మరియు సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వేసవికాలం దుష్ట కుత్బుల్లాపూర్ నియోజక వర్గ వ్యాప్తంగా మంచినీటి సమస్య ఏర్పడకుండా తగు చర్యలను ఇప్పటినుండి ప్రారంభించాలని ఎండి అశోక్ రెడ్డి ఆదేశించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ డిసిసి జనరల్ సెక్రెటరీ జిమ్మీ దేవేందర్, బుచ్చిరెడ్డి మరియు పలు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు గోపాల్ కృష్ణ దయాకర్ రాజ్ కుమార్ అంజన్న శ్రీనివాస్, శ్రీపాదు తదితరులు పాల్గొన్నారు.

# ఆదమరిస్తే అంతే.....

నాగారం, ఏప్రిల్ 24:-(వాయిస్ టుడే): ఆదమరిచి వాహనం నడిపితే అంతే... అన్న దుస్థితిలో ఉన్నాయి నాగారం, దమ్మాయిగూడ రోడ్లు ఉన్నాయి. దినదిన గండంగా మారిన ఈ రోడ్లతో బయటకు వెళ్ళిన వారు ఇంటికి తిరిగి వచ్చే వరకు బిక్కుబిక్కు మంటు ఇంట్లో వాళ్ళు ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. నాగారం డివిజన్ పరిధి స్నేహ చికెన్ సెంటర్ ఎదురుగా మెయిన్ రోడ్ లో పెద్ద గుంత ఏర్పడడంతో ద్విచక్ర వాహనదారులు తరచుగా కిందపడి ఆక్సిడెంట్లకు గురవుతున్నారు. అదే విధంగా నాగారం సర్కిల్ నుండి దమ్మాయిగూడ రోడ్డు పరిస్థితి కూడా అంతే దాపురించింది. ట్రాఫిక్ లో ముందు వాహనం వెళుతున్న సమయంలో రోడ్డు మధ్యలో ఉండే గుంతలు కనిపించక వాహనదారులు ఒక్కసారిగా గుంతలో పడిపోతున్నారు. ఏం జతిగిందో తెలుసుకునే లోపు వెనక నుండి వాహనాలు వచ్చి ఢీకొట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, మరికొన్ని సార్లు తీవ్ర గాయాలపాలవుతున్నారు. రోడ్డు వెడల్పుల పేరుతో అసలు ఉన్న రోడ్డు ను పట్టించుకోవడంలేదని నాగారం, దమ్మాయిగూడ ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా నాగారం ప్రధాన రహదారి పై ఒక చికెన్ సెంటర్ వద్ద ఏర్పడిన పెద్దగుంతను పూడ్చాలని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి నాగారం డివిజన్ ఏఈ రవి కిరణ్ కి సమస్య వివరించడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించిన ఏఈ రవి కిరణ్ శుక్రవారం రాత్రి రోడ్డు రిపేర్ చేయించి యాక్సిడెంట్లు కాకుండా చూస్తామని చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. అధికారులను కలిసిన వారిలో నాగారం ఆల్ కాలనీస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు, మునిసిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మున్నూరు కాపు సంఘం బలోపేతానికి కీలక అడుగు

## -- జనగామ జిల్లా ఇన్‌చార్జ్‌గా పర్వత సతీష్ కుమార్ పటేల్ బాధ్యతల స్వీకారం

కూకట్ పల్లి; ఏప్రిల్ 24(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా ఇన్‌చార్జ్‌గా పర్వత సతీష్ కుమార్ పటేల్ నియమితులై బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్, కోశాధికారి కంచ సత్యనారాయణ పటేల్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సారంగపాణి పటేల్, నాయకులు కడారు రమేష్ పటేల్ తదితరులు పాల్గొని సతీష్ కుమార్ పటేల్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన పర్వత సతీష్ కుమార్ పటేల్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఉన్న మున్నూరు కాపులను ఒక తాటిపైకి తీసుకువచ్చి సంఘాన్ని బలోపేతం చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. కొత్త సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి, ప్రతి గ్రామం, ప్రతి మండలం స్థాయిలో మున్నూరు కాపులను సంఘటితం చేస్తామని స్పష్టం చేశారు.శఅదేవిధంగా, రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తక్కువగా చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, సరైన గణాంకాలను ప్రభుత్వానికి అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామాన్ని సందర్శించి, ఆధార్ కార్డులతో సహా సభ్యుల వివరాలను సేకరించి ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం మున్నూరు కాపు సంఘంలో కొత్త ఉత్సాహాన్ని నింపగా, జనగామ జిల్లాలో సంఘ బలోపేతానికి ఇది కీలక మలుపుగా భావిస్తున్నారు.

## బీసీ యువజన సంఘం కుత్బుల్లాపూర్ ఉపాధ్యక్షుడిగా జొన్నవాడ నాగరాజు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 24(వాయిస్ టుడే ) : విద్యానగర్ లోని అర్. కృష్ణయ్య రాజ్యసభ సభ్యులు నేషనల్ బీసీ అధ్యక్షులు నివాసం లో జరిగిన సమావేశంలో జొన్నవాడ నాగరాజు ని బీసీ యువజన సంఘం కుత్బుల్లాపూర్ ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది కాగా అర్.కృష్ణయ్య వినతి పత్రం అందజేసి యువతకు విద్యార్థులకు అండగా నిలబడి ఉండాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాదక్షులు ప్రశాంత్ ముదిరాజ్, లక్ష్మణ్ రెడ్డి, కె యోగి,జగన్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త కష్టపడాలి

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 24(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ దుండిగల్ సర్కిల్ శంభీపూర్ గ్రామంలో ఈనెల 27 తేదీన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శంభీపూర్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ జెండా ఫలకానికి రంగులు వేసి వేడుకలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కేసీఆర్ గారి నాయకత్వంలో 14 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించిన జెండా, సాధించిన రాష్ట్రం లో ప్రజలకు సేవ చేయాలనే నిబద్ధతకు ప్రతీకగా నిలిచిందన్నారు. క్లిష్టస్థాయిలో పార్టీకి ఉన్న బలమైన మద్దతును ప్రదర్శిస్తూ, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నివాసితులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో ముచ్చటించి, ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయడం కొనసాగించాలని వారిని ప్రోత్సహించారు. పార్టీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీని బలోపేతం చేయడంలో ఐక్యత, క్రమశిక్షణల ప్రాముఖ్యతను తెలియజేశారు. పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త కష్టపడాలి అని అన్నారు బీఆర్ఎస్ విలువలను, ఆశయాలను నిలబెట్టడానికి కార్యకర్తలు పార్టీ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ జీతయ్య, నాయకులు ఉట్ల శ్రీహరి, కుంట్ల నందు, సంగోల్ల తిరుమలేష్, శ్రీశైలం యాదవ్, వినోద్, ప్రభాకర్, ఆకాశ, దుర్గరాజు, వినోద్, నవీన్, అభి, గిరి, ఈశ్వర్, సతీష్, మనోహర్, కిరణ్, పవన్, నితీష్, మరియు స్థానిక నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహాయం

### -- నిమ్స్‌లో చికిత్సకు 1.25 లక్షల ఆర్థిక సహాయం

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 24(వాయిస్ టుడే ): ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చింతల్ 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలో ఉన్న అయోధ్యనగర్ వాస్తవ్యులు అనారోగ్య సమస్యలతో హాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకా నంద కలసి ఆర్థిక సమస్యలు ఉన్నాయి అని చెప్పారు వెంటనే నిమ్స్ ఆసుపత్రికి ఫోన్ చేసి వారిని అక్కడ అడ్మిట్ అయ్యేలా చర్యలు చేపట్టారు ప్రభుత్వం నుంచి లోక్ కోసం సమాచారం అందించారు హన్మంత్ చికిత్స కొరకు వారి కుమారునికి 125000/ఒక్క లక్ష ఇరవై వేలు లోక్ ఇచ్చారు.

## మండుటెండల్లో మజ్జిగ పంపిణీ.. సేవా మార్గంలో బీర్ల టీమ్!

యాదగిరిగుట్ట యాదగిరిగుట్టలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, భక్తుల సౌకర్యార్థం బీర్ల టీమ్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. అలాగే సైదాపురం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మరియు ఉపాధి హామీ పనుల్లో ఉన్న కూలీలకు మజ్జిగ బాటిల్స్ అందజేసి వారి దాహం తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
శనివారం 25 ఏప్రిల్ 2026

## పూలేరావు జీవిత చరిత్రపై కళారూపం

నాగారం, ఏప్రిల్ 24:-(వాయిస్ టుడే): మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపాలిటీ లో అభ్యుదయ ఆర్ట్స్ అకాండమీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర పైన కళారూపం ప్రదర్శన నిర్వహించటం జరిగింది. నాగారం జి ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తెల్ల శ్రీధర్, అన్నమరాజు శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘర సత్యం సాగర్, తెలుగుదేశం పార్టీ నాయకులు నారగం ఉమా శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట బస్టాండ్ లో అగ్ని ప్రమాదం

వాయిస్ టుడే : యాదగిరిగుట్ట బస్టాండ్ ఆవరణ లోని వెనక ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. బస్టాండ్ సమీపంలో శుభ్రంగా లేక ఎక్కడికక్కడే చెత్త వేయడంతో బస్టాండ్ ఆవరణ లోనే ప్రమాదానికి కారణం అయిందని పక్కనే ఉన్న దుకాణదారులు వాపోయారు, కాగా ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వల్లే అగ్ని ప్రమాదం జరిగింది వెంటనే ఫైర్ ఇంజన్ కి కాల్ చేయడంతో సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. అక్కడే ఉన్న బైక్ పార్కింగ్ లోని వాహనాలకి ఎలాంటి ప్రమాదం కాలేదు.

## భువనగిరి మున్సిపాలిటీ లో సూపర్వైజర్స్.. ఎన్యుమరేటర్లకు జనగణన పై శిక్షణ కార్యక్రమం

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- జనగణన రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. శుక్రవారం రోజు భువనగిరి మున్సిపాలిటీ నందు సూపర్వైజర్స్ కు ఎన్యుమరేటర్లకు జనగణన పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ... ఇట్టి జనగణన లో చేయవలసిన పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందరికీ ట్రైనర్లు అవగాహన కల్పిస్తారని శిక్షణ కార్యక్రమాన్ని జాగ్రతగా విని పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ శిక్షణ రెండు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ఎవరికైనా ఎటువంటి సందేహాలు ఉన్నా మాస్టర్ ట్రైనీలను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.సమగ్రంగా ,ఖచ్చితంగా డేటా సేకరణ చేయాలన్నారు. సంబంధిత అధికారులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. అందరూ సమన్వయం తో విధులు నిర్వహించి జనగణన విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎన్యూమరేట్లరు, సిబ్బంది పాల్గొన్నారు.

## కురుమ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో కురుమ సంఘం నూతన భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కురుమ సంఘం అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. సంఘ భవనం నిర్మాణం ద్వారా కురుమ సమాజానికి ఒక స్థిరమైన వేదిక లభిస్తుందని, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సంఘ భవనాలు సమాజ ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.ఈ భవన నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించడానికి సౌకర్యవంతమైన వేదిక అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రతి వర్గం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

---

**"రైతు కంట ఆనందం... భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంతోనే సాధ్యం.. వారి సారథ్యంలో బి.జె.పి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పడమటి జగన్మోహన్ రెడ్డి మరోసారి నియమితులైనందులకు.. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు లకు, రాష్ట్ర నాయకులకు..మా జిల్లా నాయకులకు, బిజెపి నాయకులకు.. సహచర కార్యకర్తలకు.. అభిమానులకు అందరికీ పేరుపేరునా జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.**

**- యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి**

# రైతుల సంక్షేమం..రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

### రైతుల అభివృద్ధి కోసమే వరి ధాన్యం కేంద్రాలు ప్రారంభం

### భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..ఇండియన్ క్రానికల్... ఏప్రిల్ 24 ):- రైతుల సంక్షేమం..రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యం.. రైతుల అభివృద్ధి కోసమే వరి ధాన్యం కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు అన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం బోనగిరి మండలం అనాజిపురం,రెడ్డి నాయక్ తండ, పచ్చర్లబోడుతండా, సూరేపల్లి, ఆకు తోట బావి తండ, బొల్లేపల్లి, నందనం,నామాత్ పల్లి గ్రామంలో IKP ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భువనగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేఖా బాబురావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన బోనగిరి వ్యసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేఖ బాబు రావ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని సరైన ధరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని చెప్పారు. కనీస మద్దతు ధర (మీ్రా) ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించే విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. బోనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, తూకం యంత్రాలు, గన్నీ సంచులు, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా, తేమ శాతం సరైన స్థాయిలో ఉంచి తీసుకురావాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వవ్వసాయా అధికారులు మరియు మార్కెట్ కమిటీ డైరక్టర్లు చిన్నం శ్రీను,పిట్టల రజిత ,ఆయా గ్రామాల సర్పంచులు ,వాడుమెంబర్లు ,మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణ రెడ్డి,డీసీసీ వైస్ ప్రసిడెంట్ చుక్క స్వామి,బ్లాక్ ప్రెసిడెంట్ చిక్కుల వెంకటేశ్,కాంగ్రెస్ నాయకులు రావి సురేష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్ల,మండల అధ్యక్షులు మంగ ప్రవీణ్,కనకుంట్ల కొండల్,మాజీ మండల ఏలంలా జంగయ్య,బొల్లేపల్లి అశోక్ ,బింగి భిక్షపతి,పిట్టల వెంకటేష్,రమేష్ నాయక్,నర్సింహ నాయక్ మరియ రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 28 నుండి కాంగ్రెస్ సేవా దళ్ శిక్షణ తరగతులు

### రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్‌కు ఆహ్వానించిన పిట్టల బాలరాజ్

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఈనెల 28 నుండి రెండు తారీకు వరకు సేవాదళ్ ట్రైనింగ్ క్యాంప్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ గాంధీభవన్‌లో నిర్వహించే శిక్షణ తరగతులకు రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ ఎక్స్ ఎం పి మధు యాష్ కి రాష్ట్ర సేవ దళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆహ్వానించారు. అలాగే రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ వెన్నెల కు ఇన్విటేషన్. ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిట్టల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర సేవాదళ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ క్యాంప్ ఐదు రోజులు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో 28 ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్జీ దేశాయ్ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్యం రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు యనమల రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తదితరులు హాజరు కానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు క్రమశిక్షణగా పార్టీ జెండా ఆవిష్కరణ మరియు కాంగ్రెస్ పార్టీ బూత స్థాయి, మండల స్థాయి, పట్టణ స్థాయి బలోపేతం కొరకు ఈ ట్రైనింగ్ క్యాంపులో శిక్షణ పొంది ప్రతి నియోజకవర్గం లో పార్టీ కొరకు శిక్షణ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు వారి ఆదేశాలతో 200 యూనిట్లు కరెంట్ బిల్లు ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు, రైతు బంధు, రైతు రుణమాఫీ గడపగడపకు తీసుక పోన్నునమని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు వారికి రేషన్ కార్డు సన్న బియ్యం మరెన్నో కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని పార్టీ బలోపేతం పార్టీ చేసిన సంక్షేమ పథకాలు ప్రజలు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమానికి క్యాంప్ ఇన్చార్జి సురేందర్ జిల్లా ఇంచార్జ్ ముక్కాల దాస్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, సుబ్బురు శ్రీనివాస్,ఎస్కే వాజిద్, సామాన్ రవీందర్, డాకూర్ ప్రకాష్, సోమ రవీందర్ రెడ్డి, రాజశేఖర్, సురేష్, అంకం రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్ డివిజన్‌లో సేవా స్ఫూర్తికి నిదర్శనం

### -- జనతా నగర్‌లో చలి వేంద్రం ప్రారంభం

### -- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి; ఏప్రిల్ 24(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని జనతా నగర్‌లో ప్రజలకు ఉపశమనం కలిగించేలా ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఘనంగా ప్రారంభించారు. బీఆర్ఎస్వీ నాయకుడు జిల్లా అక్షయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలి వేంద్రం వేసవి వేడిని ఎదుర్కొంటున్న ప్రజలకు తాగునీరు అందించేందుకు ముఖ్య పాత్ర పోషించనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ వేసవిలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల మధ్య ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో అవసరమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుండి ప్రజల అవసరాలను గుర్తించి చర్యలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, తుకారాం, మల్లేష్, అరుణ్, సత్యనారాయణ, రాము, వినోద్, సుందర్, హరిత, శ్యామల, మంగమ్మ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలకు ఉపయోగపడే ఈ చలి వేంద్రం ప్రారంభం స్థానికుల్లో ఆనందాన్ని నింపగా, వేసవి కాలంలో ఇది వారికి ఎంతో ఉపయుక్తంగా మారనుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# సంపద సృష్టిస్తున్న కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్న మోడీ ప్రభుత్వం

### ఉపాధి పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించి కార్మికులను ఆదుకోవాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిది):- ఉపాధి హామీ కార్మికులు గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టికర్తలగా వ్యవహరిస్తున్నారని అలాంటి సంపద సృష్టికర్తలను ఉపాధి నుండి దూరం చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించారు. ఇప్పటికైనా ఉపాధి హామీ కార్మికుల పని ప్రదేశంలో మౌలిక వసతులను కల్పించి కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.శుక్రవారం ఆత్మకూరు మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల సమస్యలను తెసులుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కార్మికులు కేవలం పనులు చేయడం లేదని మౌలిక సదుపాయాల కల్పన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని తెలిపారు. ఉపాధి హామీ ద్వారా చెరువుల్లో పూడికతీత, గట్ల నిర్మాణము, మట్టి పనులు, రహదారుల నిర్మాణము, కాలువల నిర్మాణము మొక్కలు నాటడం వంటి పనుల ద్వారా ఉపాధి కూలీలు గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తులను పెంచుతున్నారని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ కార్మికులను పనుల నుండి దూరం చేయడానికి మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి వి బి - జి రాంజీ చట్టం తెచ్చారని విమర్శించారు. ఇప్పటికైనా పాత చట్టాన్ని కొనసాగించి, ఈ-కేవైసీని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కార్మికులు ఎర్రటి ఎండకు ఎండుతూ తాగడానికి నీళ్లు లేక, ప్రమాదం జరిగితే మెడికల్ కిట్టు లేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా పని ప్రదేశం మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోతే 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గాయపడితే కోలుకునే వరకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. వీటి సాధన కోసం మే 4 న కూరెళ్ల గ్రామంలో నిర్వహిస్తున్న మండల స్థాయి సదస్సులో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేముల భిక్షం, మండల కన్వీనర్ తుమ్మలగూడెం యాదయ్య, గ్రామ ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్, గ్రామ నాయకులు మరిపల్లి మల్లయ్య, బండ బీరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సుధా గాని యాదమ్మ, కార్మికులు నాగమణి, రమణ, నిర్మల, లక్ష్మీనరసమ్మ, మల్లమ్మ, ముత్తమ్మ, సోమమ్మ, సప్నా, బుచ్చమ్మ, పూలమ్మ, పద్మ, కవిత, మాధవి, మంగమ్మ, ఉపేంద్ర, చంద్రమ్మ, సుజాత, సిద్ధమ, లచ్చమ్మ, నరసమ్మ, పూలమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..



# ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి రూ. 1కోటి ఎక్స్ గ్రెసియా ఇవ్వాలి

## శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే

హైదరాబాద్, ఏప్రిల్ 24: ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా ఆర్టీసీ ముషీరాబాద్ బస్ డిపో వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నదని డాక్టర్ గణేష్ గౌటే తీవ్రంగా విమర్శించారు. ఆర్టీసీ సమ్మెను పరిష్కరించాల్సింది పోయి కమిటీల పేరుతో కాలయాపన చేయడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసిందన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన పోరుబాట చివరకు సమ్మెకు దారితీసి, రాష్ట్రంలో పరిస్థితిని ఆందోళనకరంగా మార్చిందని పేర్కొన్నారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ముగ్గురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడడం ఎంతో కలచివేసే విషయం. ముఖ్యంగా ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యాయత్నం చేసిన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ సర్కారు ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చకపోవడం, సమస్యలను పరిష్కరించకపోవడం వల్లే ఈ దారుణ పరిస్థితి ఎదురైందన్నారు. శంకర్ గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆయన కుటుంబానికి ఒక కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. దీనితోపాటు, ఆర్టీసీ కార్మికులు ముందుగానే ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చినా కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కూడా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కార్మికులు సమ్మెకు దిగినప్పుడు శివసేన పార్టీ కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేసిందని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా, 2017 నుంచి ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ బకాయిలు చెల్లించకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడం కూడా ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇలాంటి చర్యలు ఇప్పటికే అమలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి. కార్మికుల ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి.

ఆర్టీసీ కార్మికులకు శివసేన పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. వారి హక్కుల కోసం మేము పోరాటం కొనసాగిస్తున్నాం, కొనసాగిస్తూనే ఉంటాం. ఆర్టీసీ కార్మికుల పక్షాన శివసేన ఎల్లప్పుడూ నిలుస్తుంది. తెలంగాణ సమాజం మొత్తం కూడా ఈ పోరాటంలో కార్మికుల పక్షాన నిలుస్తోంది. అయితే, ఈ సందర్భంగా నేను ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాను.. ఎవరూ కూడా ఆత్మహత్యలకు పాల్పడవద్దు. మీ సమస్యల పరిష్కారం కోసం శివసేన పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాష్ట్ర కోర్టు మెంబర్ డాక్టర్ గణేష్ గౌటే, అధికార ప్రతినిధి మహేష్ కుమార్, బీసీ చైర్మన్ దాస్ సురేష్, సరస్వతి, గోపాల్, శంకర్ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొని ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలపడం జరిగింది.

---

## కూకట్ పల్లిలో ఉద్రిక్తత.. కాంగ్రెస్ నాయకుడిపై దాడి

### ... బండి రమేష్ ఘాటైన హెచ్చరిక

కూకట్ పల్లి: ఏప్రిల్ 24(వాయిస్ టుడే): కూకట్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడిపై జరిగిన దాడి రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది. ఈ ఘటనపై టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ, కార్యకర్తల జోలికి గానీ ఎవరైనా వస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు. రాజకీయ విమర్శలు ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో ఖండించాలి లేదా నిజాలను నిరూపించుకోవాలి. కానీ దాడులకు దిగడం అనైతికం, అసభ్యకరం" అని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఫార్వర్డ్ అయిన విషయాలను ట్రోల్ చేసినందుకు దాడులకు దిగడం పూర్తిగా అనవసరమని ఆయన పేర్కొన్నారు. గతంలో బాధ్యతాయుతమైన పదవులు నిర్వహించిన నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడటం బాధాకరమని విమర్శించారు. "గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచే ఎదిగిన వారు మూలాలను మర్చిపోవడం సరికాదు. వ్యక్తిగత బెదిరింపులు, 'ఇంటిలోకి దూరి కొడతాం' వంటి వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతికి విరుద్ధం" అని బండి రమేష్ అన్నారు. "మేము కూడా నీతి లేని రాజకీయాలు చేయాలనుకుంటే చేయగలం. కానీ మా పార్టీ అలాంటి సంస్కృతిని ఎప్పుడూ అనుసరించదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై కూకట్ పల్లి పోలీసులు తక్షణమే స్పందించి నిందితులను అరెస్ట్ చేసి చర్యలు తీసుకున్నందుకు వారికి బండి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## జలతీర్థంపేరుతో ఉచిత మంచినీటి పంపిణీ సేవా కార్యక్రమం ప్రారంభం

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న తీవ్రమైన ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో "జలతీర్థం పేరుతో ఉచిత మంచినీటి బాటిల్స్ పంపిణీ సేవా కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ అధ్యక్షులు తంగుటూరి రామకృష్ణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మహాసభ ముఖ్య సలహాదారు బండారు సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభించిన ఈ సేవా కార్యక్రమం కింద తొలి దశలో 20,000 మంచినీటి బాటిల్స్ పంపిణీ చేయబడుతున్నాయి. ఎండాకాలం ముగిసేంతవరకు ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## తెలంగాణ మున్సిపల్ స్వీపర్ అండ్ కామాటి వెల్ఫేర్ సోసైటీ యూనియన్ ముషీరాబాద్ అధ్యక్షునిగా సత్యనారాయణ

హైదరాబాద్, ఏప్రిల్ 24: మున్సిపల్ స్వీపర్స్ అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి వారని పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ స్వీపర్ అండ్ కామాటి వెల్ఫేర్ అసోసియేసన్ రాష్ట్ర అధ్యక్షుడు గాలిపల్లి క్రిష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. ఇందిర డిమాండ్ చేశారు. కాచిగూడ లోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాచిగూడకు చెందిన ముత్యపాక సత్యనారాయణను ముషీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షునిగా నియమిస్తూ నియామకపు పత్రాన్ని వారు అందజేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే విధంగా కృషి చేయనున్నట్లు వారు తెలిపారు. మున్సిపల్ కార్మికులందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని వారు కోరారు.

## తలసీమియా రహిత తెలంగాణ లక్ష్యంగా భారీ రక్తదాన శిబిరం

### ఈ నెల 27న రక్తదాన శిబిరం ...

### -- పాల్గొంటున్న స్థానిక అతిరథులు....

కూకట్ పల్లి; ఏప్రిల్ 24(వాయిస్ టుడే): తలసీమియా బాధితులకు జీవనాధారంగా నిలిచే రక్తదానం ప్రాధాన్యతను తెలియజేస్తూ చత్రపతి ధర్మరక్షణ సేన ఆధ్వర్యంలో ఒక మహత్తర సేవా కార్యక్రమం నిర్వహించబడుతోంది. స్థలం: కేపీహెచ్‌బీ, రోడ్ నం.1, సరస్వతి శిశు మందిరం తేదీ: ఏప్రిల్ 27.ఈ రక్తదాన శిబిరానికి పలువురు ప్రముఖులు హాజరవుతున్నారు. ముఖ్యంగా ఎంపీటీసీ రాజేందర్, మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, వడ్డేపల్లి రాజేశ్వరరావు, మాధవరం కాంతారావు, జెడి లక్ష్మీనారాయణ వంటి ప్రముఖులు పాల్గొని కార్యక్రమానికి ప్రోత్సాహం అందించనున్నారు. తలసీమియా బాధితుల పరిస్థితి: తలసీమియా వ్యాధితో బాధపడుతున్న వారికి ప్రతి నెలా రక్త మార్పిడి అత్యవసరం. ముఖ్యంగా వేసవికాలంలో రక్తం కొరత తీవ్రంగా ఉండటంతో వారు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో "రక్తదానం -- ప్రాణదానం" అనే నినాదంతో ప్రజలను ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిస్తున్నారు. "మన ఒక్క రక్తదానం... ఒక ప్రాణాన్ని కాపాడగలదు" ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చత్రపతి ధర్మరక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు కర్ర వేణుగోపాల్ నేతృత్వంలో సభ్యులు జి. ప్రసాద్, నాగేశ్వర్ గుప్తా, పవన్ కుమార్, సునీత, శ్రీనివాసరాజు, పెసల పవన్, కర్రి బాలసుబ్రమణ్యం, నాగేంద్ర, లక్ష్మీ తదితరులు కృషి చేస్తున్నారు. అందరూ పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి తలసీమియా బాధితులకు తోడ్పాటు అందించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## 27 నుంచి వైఎంసీఏలో సమ్మర్ క్యాంప్

నారాయణగూడ, ఏప్రిల్ 24: వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్, నారాయణగూడ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ నుంచి మే 30వ తేదీ వరకు 45వ వార్షిక 'వైఎంసీఏ సమ్మర్ క్యాంప్ - 2026' ను నిర్వహిస్తున్నట్లు వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ ప్రధానకార్యదర్శి ప్రిస్ట్ లీ గైస్ తెలిపారు. బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, లాన్ టెన్నిస్, టెబుల్ టెన్నిస్, షటిల్ బ్యాట్మింటన్, చెస్, వెస్ట్రన్ డాన్స్, యమగుచ్చి కరాటే, కిక్ బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, స్కేటింగ్ తదతర క్రీడా, సాంస్కృతిక పోటీల్లో శిక్షణ తరగతులు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. వివరాలకు సెల్: 7032660614లో సంప్రదించాలని ఆయన కోరారు.

## తెలంగాణ ఆడబిడ్డకు అండగా ఉందాం: నీలంతాయి

### యువత రాజకీయాల్లోకి రావాలి

### తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు

### కవిత ఆధ్వర్యంలో అందరికీ న్యాయం



హైదరాబాద్, ఏప్రిల్ 24: హరి బౌలి డివిజన్‌లో సోను బాయ్ ఆధ్వర్యంలో ఇంటింటి బొట్టు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహారాష్ట్ర మరాఠీ సంఘం అధ్యక్షురాలు నీలం తాయి విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని తెలంగాణ ఆడబిడ్డ కవిత కు మనమందరం అండదండగా ఉండాలని, తాను పెట్టబోయే పార్టీలో యువత చేరడానికి ఎంతోమంది సంప్రదింపులు జరుపుతున్నారని రానున్న రోజుల్లో తెలంగాణలో రాజకీయాల్లో రెండు మార్పులు సంభవిస్తాయని రేపు పార్టీ ప్రకటన తర్వాత రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మీనా భాయ్ గగ్వర్, పద్మ గైక్వాడ్, అనిల్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

---

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని కలిసిన సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని కమలానగర్ నూతన కార్యవర్గం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్, కమలానగర్ నూతన పాలకమండలి సభ్యులు శుక్రవారంరోజు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూడా కొత్త కమిటీ సభ్యులందరికీ శాలువాలతో సత్కారం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కమలానగర్ వారికి అవసరమైన అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రావు, ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి నారాయణ, సంయుక్త కార్యదర్శి ఆర్ ముత్యాలు ట్రెజరర్ టీ హేమలత , కార్యవర్గ సభ్యులు గణపతి రెడ్డి, సాంబశివరావు, ప్రసాద్, శంకర్ రెడ్డి, యశోదా దేవి, రవీంద్రనాథ్ చార్యులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

### - పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

కూకట్ పల్లి; ఏప్రిల్ 24(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి నగర్‌లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి. రోడ్ నంబర్ 1 మరియు రోడ్ నంబర్ 2, బి-బ్లాక్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొని, స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ పనులు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యలపై సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, చర్ల రామకృష్ణారెడ్డి, మాయ రాజయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాల నరసయ్య, డాకురి అక్కిరెడ్డి, శ్రీకాంత్ బూలక్ష్మి, ఎడ్ల సంపత్ రెడ్డి, మహేష్, శరత్ రెడ్డి, జీవన్, స్వామి, భిష్మ రామ్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, శోభా రెడ్డి, టీవీ పద్మ, సులోచన, పద్మ, వెంకట లక్ష్మీ, మనోజ్, రమేశ్, మల్లికార్జున్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి పనులను స్వాగతిస్తూ, ప్రాంతంలో మౌలిక వసతులు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మండు వేసవిలో న్యాయవాదుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

### తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫోరమ్ అధ్యక్షులు జితేందర్ రెడ్డి

హైదరాబాద్ ;ఏప్రిల్ 24(వాయిస్ టుడే): న్యాయవాదులు వేసవి కాలంలో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ బార్ కౌన్సిల్ మాజీ సభ్యులు, తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫోరమ్ అధ్యక్షులు జితేందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మనోరంజన్ స్పెషల్ కోర్టుల భవన సముదాయంలోని అసోసియేషన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయవాదులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజూ కోర్టు కేసులతో బిజీగా ఉండే న్యాయవాదులు తమ ఆరోగ్యం పట్ల అలక్ష్యం వహించకూడదని పేర్కొన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో శరీరాన్ని చల్లగా ఉంచేందుకు నీరు, మజ్జిగ వంటి ద్రవపదార్థాలను ఎక్కువగా తీసుకోవడం అత్యంత అవసరమని సూచించారు. సరైన ఆహారం, తగినంత విశ్రాంతి కూడా ఆరోగ్య రక్షణకు కీలకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి పి. చక్రధర్, ప్రాజెక్టు చైర్మన్ నేతి పవన్ కుమార్, ఆర్. కృష్ణ, కో-ప్రాజెక్టు చైర్మన్ ఏ. సత్యనారాయణ, సాకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. న్యాయవాదుల ఆరోగ్యం కూడా సమాజ సేవలో భాగమే అని ఈ కార్యక్రమం ద్వారా మరోసారి స్పష్టం అయింది.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
శనివారం 25 ఏప్రిల్ 2026

## జీవన్ రెడ్డి మాటలు చూస్తుంటే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు

**ప్రభుత్వం విప్ అది శ్రీనివాస్ ఫైర్**

**బిఆర్ఎస్‌లో చేరగానే జీవన్ రెడ్డి మాట మార్చారు..**

**కాళేశ్వరం అవినీతి పై వెనక్కి తగ్గేది లేదు.**

**జీవన్ రెడ్డి తీరుపై అది శ్రీనివాస్ ధ్వజం..**

**కోర్టు తీర్పుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపాటు**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 24, (వాయిస్ టుడే); మాజీ మంత్రి జీవన్ రెడ్డి తీరు పై రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ తీవ్ర స్థాయి లో ధ్వజమెత్తారు. సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ,జీవన్ రెడ్డి ఎవరి మెప్పు పొందడం కోసమే బిఆర్ఎస్ వత్తాసు పలుకుతూ మాట్లాడుతున్నారని విమర్శించారు.కాంగ్రెస్ లో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు లో కేసీఆర్ దోపిడీ చేశారని అన్న జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ లో చేరిన వారం రోజులకే మాట మార్చడం సిగ్గుచేటన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై పీసీ ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు ఎక్కడా తప్పుపట్టలేదని, కేవలం సాంకేతిక కారణాలను మాత్రమే ప్రస్తావించిందని స్పష్టం చేశారు. తీర్పు ను సరిగ్గా చదవకుండా జీవన్ రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ని రెండు కళ్ళలా చూసు కుంటూ పాలన సాగిస్తోందని అది శ్రీనివాస్ పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. గతంలో సన్న బియ్యం పథకాన్ని మెచ్చుకున్న జీవన్ రెడ్డి, ఇప్పుడు విమర్శలు చేయడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ కు కోర్టు తీర్పు ఎలాంటి అడ్డంకి కాదని, త్వరలోనే ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తామని వెల్లడించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆర్థికం గా విధ్వంసం చేశారని, కేటీఆర్, హరీష్ రావులకు తోడై జీవన్ రెడ్డి ప్రజా పాలన ను బద్నాం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేస్తూ, జీవన్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో డీజీపీ ప్రత్యేక పూజలు

వేములవాడ, ఏప్రిల్ 24, (వాయిస్ టుడే); వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని డీజీపీ శివధర్ రెడ్డి శుక్రవారం ఐపీఎస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీజీపీ ఆలయ వసతి గృహానికి చేరుకున్న వెంటనే పోలీస్ బృందం గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ ఆనర్) సమర్పించింది. అనంతరం ఆలయంలోకి ప్రవేశించిన ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వాచకం తో ఘనంగా స్వాగతం పలికారు. తరువాత స్వామి వారి మండపంలో అర్చకులు వేద పండితులు తీర్థ ప్రసాదం అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ భాస్కర శర్మ స్వామి వారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం చిత్రపటాన్ని డీజీపీకి అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, ఆలయ ఏఈఓ జి.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటి కప్పుడు ఆన్‌లైన్లో నమోదు చేయాలి

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

వేములవాడ, ఏప్రిల్ 24, (వాయిస్ టుడే); కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. వేములవాడ మండలం అనుపురం, బోయినపల్లి మండలం విలాసాగర్, జగ్గారావుపల్లి, కొదురుపాకలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. రైతుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. తేమ శాతాన్ని పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ళు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాలు పడితే ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. బోయినపల్లి మండలం విలాసాగర్ లోని సస్య లక్ష్మి, స్వస్తిక్ ఇండస్ట్రీస్, జగ్గారావుపల్లిలోని సుహాస్ ఆగ్రో రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలన్నారు.

# రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దు

**కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి...**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**

చిగురుమామిడి, ఏప్రిల్ 24 (వాయిస్ ఆఫ్ ప్రజలు): రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. రైతులు తమ పంటను దళారులకు విక్రయించి నష్టపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల‌కనూర్ గ్రామంలో హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ, కొమురయ్యలతో కలిసి చైర్మన్ కంది తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ధాన్యాన్ని ఆరబెట్టే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే రైతులు, హమాలీల కోసం త్రాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సెంటర్ ఇన్‌చార్జ్‌లను ఆదేశించారు.

రైతులకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తిన పక్షంలో వెంటనే వైద్యుల సలహాలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కష్టపడి పండించిన వరి పంటను సరైన ధరకు విక్రయించేందుకు ఓర్పుతో వ్యవహరించి, ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్‌కు రూ. 2,389 మద్దతు ధరను పొందాలని రైతులను కోరారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి కేంద్రాన్ని విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు, హమాలీలు, ట్రాక్టర్ యజమానులకు విజ్ఞప్తి చేశారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హాకా మేనేజర్ కృష్ణ గౌడ్, మండల వ్యవసాయ శాఖ అధికారి తాటిపల్లి పున్నం చందర్ రెడ్డి, ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు పిట్టల తిరుపతి, ఎండి రజాక్, మర్రి విజయలక్ష్మి, హాకా సెంటర్ ఇన్‌చార్జ్‌లు రాగుల శ్రీకాంత్ రెడ్డి, రాగుల నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి సాంబారి బాబు, గజ్జేల రాములు, జిపిఓ బాలరాజు, పెసరి రాజేశం, బరిగేల సదానందం, కయ్యం సురేష్, జనసేన పార్టీ మండల ఇన్‌చార్జి గుండా సాయిచంద్, కయ్యం రవి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ అదాలత్ - హనుమకొండ అధ్యక్షులుగా ఎం.కే. అంబేద్కర్

**ప్రధాన కార్యదర్శిగా వీరదాసు వెంకటరత్నం**

**కోశాధికారిగా గుండేటి శ్రీనివాస్**

**నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపిన పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ గుర్రాల వినోద్ కుమార్**

హనుమకొండ, ఏప్రిల్ 24: హనుమకొండలో శుక్రవారం నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ అదాలత్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో 2026-27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎం.కే. అంబేద్కర్, ప్రధాన కార్యదర్శిగా వీరదాసు వెంకటరత్నం, కోశాధికారిగా గుండేటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దండా పంతుల హరిహర ప్రసాద్, ఆర్. వెంకటేశ్వరరావు, క్లబ్ అడ్మినిస్ట్రేటర్‌గా ఎం. రంజిత్, మెంబర్‌షిప్ చైర్‌పర్సన్‌గా నల్ల మహాత్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎం.కే. అంబేద్కర్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆఫ్ అదాలత్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత న్యాయ సలహాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ మెరుగైన న్యాయం అందేలా క్లబ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ గుర్రాల వినోద్ కుమార్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, లయన్స్ క్లబ్ సభ్యులు ఎలామాద్రి రవి, ఈరా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లను అమలు చేయాలి

తొర్రూరు, ఏప్రిల్ 24 వాయిస్ టుడే : ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో తక్షణమే విలీనం చేసి ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గూడెల్లి రామచంద్రయ్య డిమాండ్ చేశారు.డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించి, కామ్రేడ్ శంకర్ గౌడ్ పటానికి పూలమాలవి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన తీర్మాణం ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. డిపోలలో యూనియన్లను పునరుద్ధరించాలని, 2021-25 వేతన సవరణలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలని తెలిపారు. ఆర్టీసీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలు చేస్తే ఉద్యమం తీవ్రతరం అవుతుందన్నారు.సంస్థలో యూనియన్‌లను పునరుద్ధరించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు పెంచాలని, కార్మికులకు ఆర్థికంగా వున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కోశాధికారి కె.వీరస్వామి, జిల్లా కార్యదర్శి ఎన్ఎం రాజు, నాయకులు పుల్లయ్య, ఏవై రెడ్డి, పిటి చారి, సోమయ్య, కె.వి.రెడ్డి, రంగయ్య, సురేందర్, రామయ్య, భద్రయ్య, షాజజీ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి భూమి పూజ

వేములవాడ, ఏప్రిల్ 24, (వాయిస్ టుడే); రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రంగిలో పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,రాష్ట్ర డీజీపీ బీ శివధర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్థానిక జిల్లా పోలీస్ అధికారులు,స్థానిక మండల నాయకులు, స్థానిక నాయకులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆర్టిసి డ్రైవర్ కోల శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు

**పూలమాల వేస్తున్న జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 24 : నర్సంపేట పట్టణంలో గురువారం ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా ఆర్ టి సి డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ పెట్రోలు పోసుకుని ఆత్మహత్య కు పాల్పడిన శంకర్ గత రాత్రి మరణించగా శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ ఆర్ టి సి నాయకులు శంకర్ మృతదేహంపై పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ మరణించిన శంకర్ గౌడ్ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు ఒక సొంత ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని డ్యాగల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆర్ టి సి యాజమాన్యంతో చర్చలు జరిపి వారి డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆర్టీసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గొడిశాల అశోక్ గౌడ్, నర్సంపేట ఆర్ టి సి డిపో అధ్యక్షులు కొలిశెట్టి రంగయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మంద మల్లేశం ముదిరాజ్ లతో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ ఆర్టీసీ నాయకులు పాల్గొన్నారు.

# అమ్మాపురం జీపీకి ఫ్రీజర్ బాక్స్ బహుకరణ

తొర్రూరు, ఏప్రిల్ 24 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ రాం నర్సయ్య సహకారంతో రూ.75,000 వేల విలువ గల ఉచిత ఫ్రీజర్ బాక్స్ ను మండలంలోని అమ్మాపురం గ్రామ పంచాయతీకి అందించినట్లు స్థానిక సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో మరణించిన వారి పార్థివదేహాలను వేరే ప్రాంతాల నుంచి వచ్చే బంధువుల సందర్శనార్థం కోసం ఇంటి వద్దనే సురక్షితంగా ఉంచుకోవడానికి ఫ్రీజర్ బాక్స్ ఉపయోగపడుతుందన్నారు. పేదవారు ఎవరైనా మరణిస్తే.. ఫ్రీజర్ బాక్స్ తెచ్చుకోలేని పరిస్థితిలో ఉన్న తరుణంలో లయన్స్ క్లబ్ వారు ముందుకొచ్చి ఫ్రీజర్ బాక్స్ అందించడం అభినందనీయమన్నారు. కావున ఈ ఫ్రీజర్ బాక్స్ ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య మరియు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేరడం ఆనందంగా ఉంది

## దళారి వ్యవస్థ లేకుండా పథకాన్ని అమలు చేస్తున్నాం

## లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం

## పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## 256 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ

హనుమకొండ,వాయిస్ టుడే: నియోజకవర్గంలోని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా సొంతింటి కల నెరవేరుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వివిధ డివిజన్లలోని 256 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారని తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 2,000 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.20.80 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా రూ.42.03 కోట్లు విడుదల చేయడం జరుగుతోందని ఆన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని..ఎలాంటి దళారి వ్యవస్థ లేకుండా పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజలు డబ్బులకు ఆశపడి ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. రేషన్ కార్డులు,పింఛన్లు,ఉచిత విద్యుత్తు,మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం,రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఇప్పటివరకు 80 శాతం హామీలను నెరవేర్చామని..మిగిలిన వాటిని కూడా దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు జీ ప్లస్ త్రీ విధానంలో ఇండ్లు నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామని,ప్రభుత్వ భూములను గుర్తించి త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 28న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలి పారు. అనంతరం నగర మేయర్ గుండు సుధారాణి మాట్లా డుతూ నిరుపేదలకు ఇండ్లు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా సొంతింటి కలను సాకారం చేస్తున్నారని పేర్కొన్నారు. లబ్ధిదారుల కళ్లల్లో కనిపిస్తున్న ఆనందం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధా రాణి, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్,కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, ఏనుగుల మానస రాంప్రసాద్,జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ,కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్,ఇతర అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శంకర్ గౌడ్ ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత

## మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకరరెడ్డి

ఖమ్మం, ఏప్రిల్ 24 (వాయిస్ టుడే): ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మనస్తాపంతో ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విచారకరమని, ఈ విషాద ఘటనకు ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బీజేపీ జాతీయ నాయకులు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకరరెడ్డి ఆరోపించారు. ఈ సంఘటనపై శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట పడితే, వారి సమస్యలను సామరస్యంగా పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ప్రాణనష్టాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నా పాలకులలో ఏమాత్రం చలనం లేకపోవడం వారి నిరంకుశ ధోరణికి నిదర్శనమని విమర్శించారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మరోవైపు, కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని, సామాన్య ప్రజానీకం అడుగడుగునా తీవ్ర అవస్థలు ఎదుర్కొంటోందని పొంగులేటి ఆందోళన వ్యక్తం చేశారు. బస్సు సౌకర్యం లేక, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సరిగా లేకపోవడంతో బస్టేషన్లలో ప్రయాణికులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పసిపిల్లలతో ప్రయాణించే తల్లులు, వృద్ధులు, మహిళలు గంటల తరబడి బస్టాండ్లలో పడిగాపులు కాస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన చెందారు. ఒకపక్క గమ్యస్థానాలకు చేరుకోలేక, మరోపక్క ప్రైవేటు వాహనాల దోపిడీతో సామాన్యుల జేబులకు చిల్లులు పడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం దారుణమన్నారు. ప్రజల కష్టాలను చూసైనా పాలకుల గుండె కరగకపోవడం శోచనీయమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఇకనైనా తన మొండి పట్టింపులను పక్కనపెట్టి వాస్తవ పరిస్థితులను గ్రహించాలని పొంగులేటి సుధాకరరెడ్డి హితవు పలికారు. ఆర్టీసీ కార్మికులతో తక్షణమే చర్చలు జరిపి, నెలకొన్న ప్రతిష్టంభనకు సత్వరమే ఒక ముగింపు పలకాలని అన్నారు. కార్మికులు మనోధైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్యల వంటి కఠిన నిర్ణయాలు తీసుకోకుండా భరోసా కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. వెంటనే ఆర్టీసీ సమ్మె సమస్యకు పరిష్కారం చూపి, అటు కార్మికుల ప్రాణాలను కాపాడటంతో పాటు, ఇటు సామాన్య ప్రజానీకానికి రవాణా కష్టాలను దూరం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# 'బిఎస్ఎన్ఎల్' సేవలు మెరుగుపరచాలి

ఖమ్మం, ఏప్రిల్ 24 ( వాయిస్ టుడే): గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, వినియోగదారులకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించాలని టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ(టీఏసీ) సభ్యులు బిఎస్ఎన్ఎల్ అధికారులను కోరారు. శుక్రవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో టీఏసీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న నెట్‌వర్క్ ఇబ్బందులపై కమిటీ సభ్యులు అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, మచ్చా రామారావు, సత్యనారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

### అనేక అంశాల ప్రస్తావన..

కూసుమంచి ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలు అత్యంత పేలవంగా ఉన్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని, వినియోగదారుల కోసం బీఎస్ఎన్ఎల్ ఖమ్మం కార్యాలయంలో సిమ్ కార్డులు నిరంతరం అందుబాటులో ఉంచాలని కోరారు. ?బోనకల్, చింతకాని మండలాల్లో నెట్‌వర్క్ పరిధిని విస్తరించేందుకు మరిన్ని నూతన టవర్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గోవిందాపురం గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ అస్సలు అందడం లేదని, అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి పరిశీలించాలని కోరారు. వైరా, బ్రాహ్మణపల్లి, ఉప్పలమడక గ్రామాల్లో నెలకొన్న సిగ్నల్ సమస్యలను పరిష్కరించాలన్నారు.

### నూతన టవర్ల ఏర్పాటుకు తీర్మానం

ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా, నగరంలోని ఇందిరానగర్, గోశాల ప్రాంతాల్లో మెరుగైన సిగ్నల్ కోసం నూతన టవర్ల ఏర్పాటు అంశాన్ని త్వరితగతిన ఆచరణలోకి తేవాలని సమావేశం తీర్మానించింది.

అధికారుల అభయం..

టీఏసీ సభ్యుల విజ్ఞప్తులపై బిఎస్ఎన్ఎల్ డీజీఎం రాజశేఖర్, ఏజీఎం స్పందిస్తూ.. సమస్య తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమంలో అవసరమైన చోట కొత్త టవర్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ రఘురాంరెడ్డి సూచనల మేరకు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, సిగ్నల్, ఇంటర్నెట్ సేవలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# గృహ నిర్బంధంలో అరూరి.. ప్రభుత్వ తీరుపై మండిపాటు

## శంకర్ గౌడ్ ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

## ఆర్టీసీ కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## రాష్ట్రంలో అభివృద్ధి లేదు.. అణచివేతలే

## సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత.. ఆర్టీసీ కార్మికులకు అండగా బీఆర్ఎస్

హనుమకొండ,వాయిస్ టుడే: ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కు నివాళులు అర్పించేందుకు వెళ్తుండగా ముందస్తు అరెస్టులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. దీనిని నిరసిస్తూ హన్మకొండ రాంనగర్‌లోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాసంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో అరూరి రమేష్ ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ శంకర్ గౌడ్ ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుడు ఆత్మహత్య చేసుకొని మరణించగా వారికి నివాళులర్పించడానికి వెళ్తుండగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.

### ఆర్టీసీ కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్

కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలుగా ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా మోసం చేసిందని రమేష్ విమర్శించారు. ఆర్టీసీ కార్మిక సోదరుడు శంకర్ గౌడ్ ఆత్మబలిదానం మా హృదయాలను తీవ్రంగా కలచివేసిందని..కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు. శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటు వారి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అరూరి డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలి తప్ప ఇలాంటి ఆత్మబలిదానాలకు ఎవరూ ఒడిగట్టవద్దని మనవి చేశారు.

### సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత..

శంకర్ గౌడ్ మృతికి సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత అని..ఈ ప్రభుత్వ అలసత్వం,నిర్లక్ష్యం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని,ఇతర అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మాట తప్పడంతోనే ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు సైతం అమలు చేయకుండా ఇంకెన్నాళ్లు కాలం గడుపుతావు రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. ఆర్టీసీ కార్మికుల వెనుక కేసీఆర్,బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రెండున్నర సంవత్సరాలుగా ఆకుపచ్చ తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేసి కూల్చివేతలు,అణచివేతలు తప్ప ఏ ఒక్క అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమం జరగలేదని అన్నారు. ఈరోజు రైతుల పక్షాన గానీ,కార్మికుల పక్షాన గానీ,విద్యార్థుల పక్షాన గానీ,నిరుద్యోగుల పక్షాన గానీ, పదవి విరమణ చేసిన ఉద్యోగులకు కూడా బెనిఫిట్స్ అందని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గం ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ పాఠశాలలో ముందస్తు బడిబాట

తొర్రూరు , ఏప్రిల్ 24 వాయిస్ టుడే : తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల,అంబేద్కర్ కాలనీ తొర్రూరు నందు ఉపాధ్యాయులంతా శుక్రవారం ముందస్తుగా బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.

### విద్యార్థుల నమోదు లక్ష్యంగా

ప్రభుత్వ పాఠశాలల్లో అమలయ్యే విద్యా కార్యక్రమాలు అంటే ఉన్నత విద్యార్హతలు గల ఉపాధ్యాయ బృందంచే ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యా బోధనతో పాటుగా సహపాఠ్య కార్యక్రమాలు అనగా,ఉచిత పాఠ్య మరియు నోటు పుస్తకాలు, యూనిఫాం,మధ్యాహ్న భోజన పథకం,పాఠశాల గ్రంథాలయం,ఉచిత విద్యా బోధన తదతర వివరాలతో ముద్రించిన ప్రచార కరపత్రాలతో ర్యాలీ నిర్వహిస్తూ,ముందస్తు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ రవిచంద్ర

ఖమ్మం, ఏప్రిల్, 24 (వాయిస్ టుడే): తన సిఫార్సు మేరకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం పంపిణీ చేశారు. ఈ మేరకు ఖమ్మం బుర్హాన్ పురంలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ. 8.50 లక్షల విలువైన చెక్కులను 19 మంది బాధితులకు అందజేశారు. మరో ఇద్దరికి ముందస్తు ఆపరేషన్ నిమిత్తం మంజూరైన రూ. 4 లక్షల విలువైన ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పలు అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది, కోలుకున్న బాధితులను పరామర్శించి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మధిర మున్సిపల్ కౌన్సిలర్ వెన్నంశెట్టి అప్పారావు, మధిర పట్టణ బీఆర్ఎస్ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాసా రామారావు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లేడిపోయిన గోపాలరావు, పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు మహా ధర్నా

ఖమ్మం, ఏప్రిల్ 24 ( వాయిస్ టుడే ): ఖమ్మం బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకత్వం పిలుపుమేరకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్నలను, వరిని కొనుగోలు కేంద్రాల లో కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ.. జె.సికి లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,ఎమ్మెల్సీ, పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్,ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, ఆర్జెసి కృష్ణ లింగాల కమల్ రాజు, పగడల నాగరాజు మహమ్మద్ తాజుద్దీన్ ఇతర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల డిమాండ్లను నెరవేర్చకుంటే ఉద్యమం తప్పదు

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేచ్చరిక

ఖమ్మం, ఏప్రిల్ 24 ( వాయిస్ టుడే): ఆర్టీసీ కార్మికులు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకుంటే మరో ఉద్యమం తప్పదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుడు కోలా శంకర్ గౌడ్ మృతికి నిరసనగా సమ్మెలో మూడవరోజు నోటికి నల్ల రిబ్బన్ కట్టుకుని బస్ డిపో నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మానవహారం చేపట్టి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి కోలా శంకర్ గౌడ్ కు నివాళులర్పించారు.. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కార్మికులు ఇప్పటికి ఇప్పుడే అనుకుని సమ్మె నోటీసు ఇవ్వలేదని.. 41 రోజుల క్రితమే సమ్మె నోటీసు ఇచ్చారన్నారు. సమ్మె ప్రారంభించడానికి ముందు కార్మిక సంఘాలతో చర్చలు జరిపిన మంత్రులు మరో నాలుగు వారాలు సమయం కావాలని కోరటం సమంజసం కాదన్నారు. వీరు పెట్టిన డిమాండ్స్ కూడా కొత్తవేమీ కాదనీ గత మూడు సంవత్సరాల నుండి యాజమాన్యం, కార్మికులు, ప్రజల మధ్య నలుగుతున్న డిమాండ్లేనారు. ఎన్నికల సమయంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించకుండా దొంగ దారిన బస్సులు నడపాలని చూసినప్పుడు కొంతమంది కార్మికులు నిస్సాయతకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఎవరు నిరాశ చెందవద్దని పోరాడి సాధించుకోవాలే కానీ ఆత్మహత్యలు పరిష్కారం కాదన్నారు. గతంలో జరిగిన 56 రోజుల పాటు జరిగిన సమ్మెలో సిపిఐ మొదటి రోజు నుండి చివరి వరకు కీలక పాత్ర పోషించిందనీ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఏడు రోజులపాటు ఆమరణ హారదీక్ష చేసి సమస్యకు పరిష్కారం చూపారన్నారు. ఈ సమ్మెలో కూడా సిపిఐ మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందని కార్మికులకు ఆయన భరోసా ఇచ్చారు. .

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
శనివారం 25 ఏప్రిల్ 2026

## గోడ పత్రిక ఆవిష్కరణ

ఖమ్మం, ఏప్రిల్ 24 (వాయిస్ టుడే) : స్టూడెంట్స్ ఇస్లామిక్ష్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఖమ్మం యూనిట్ ఆధ్వర్యంలో మే 2 న భక్త రామదాసు కళాక్షేత్రం లో జరిగే భారీ డిస్టిక్ కాన్ఫరెన్స్ యొక్క గోడపత్రికను ఎస్ ఐ ఓ తెలంగాణ కార్యదర్శి మహమ్మద్ హమ్మద్ స్థానిక ఎస్ ఐ ఓ కార్యాలయంలో విడుదల చేశారు. నేటి సమాజంలో మరియు యువతలో ఎన్నో మార్పులు చేర్పులు వస్తున్నప్పటికీ మనకు ఉన్న ధర్మ సందేశాన్ని మరియు మూలాలను యువత మరువరాదని గోడపత్రిక ఆవిష్కరణ సందర్భంగా హమ్మద్ వివరించి సృష్టికర్త రంగును ఎంచుకోవడమే ఉత్తమమని వివరించారు.ప్రతి ముస్లిం యువత ఈ భారీ డిస్టిక్ కాన్ఫరెన్స్ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుకున్నారు.దీనిలో ముఖ్యఅతిథిగా మహమ్మద్ అబ్దుల్ హఫీజ్ ఎస్ ఐ ఓ జాతీయ అధ్యక్షులు పాల్గొని యువతను ఉద్దేశించి సందేశం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ నగర అధ్యక్షులు జైనుల్ పాషా ఎస్ ఐ ఓ పట్టణ అధ్యక్షులు మతిన్ ,సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్,సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్,ఐట రీజనల్ సెక్రెటరీ అబ్దుల్ ముజీబ్, ఉసామా, ఖలిల్ అహ్మద్ ఖాన్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## సద్వినియోగం చేసుకోవాలి

### ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

ఖమ్మం, ఏప్రిల్ 24( వాయిస్ టుడే): ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు ఏప్రిల్ 27న (సోమవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు "నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సత్తుపల్లి మునిసిపాలిటీ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించ బడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం..
## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

### రూ. 90 వేల నష్టం – పరిహారం చెల్లించాలని బాధితుల డిమాండ్

ముదిగొండ మండలం ఏప్రిల్ 24 వాయిస్ టుడే : ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒక పాడి గేదె విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించింది. గ్రామానికి చెందిన నెమలి సురేందర్ మరియు ఉమారాణిలకు చెందిన పాడి గేదె, ఈ నెల 22వ తేదీ (బుధవారం) మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందింది. విద్యుత్ స్తంభానికి ఉన్న ఇన్సులేటర్ దెబ్బతినడం, స్టే వైర్ బ్రాకెట్ పోల్ కింది భాగంలో కాకుండా పైన బిగించడం వల్ల విద్యుత్ ప్రవహించి ఈ ప్రమాదం జరిగినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.మరణించిన గేదె విలువ సుమారు రూ. 90,000 ఉంటుందని, తమ జీవనాధారమైన పాడి పశువు మరణించడంతో తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితులు కన్నీరుమున్నీరయ్యారు. అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.బాధితులకు తక్షణమే నష్టపరిహారం మంజూరు చేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామంలోని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను తనిఖీ చేసి మరమ్మతులు చేపట్టాలని అన్నారు ఈ విషయంపై ఇప్పటికే అసిస్టెంట్ ఇంజనీర్ (ూజు), ూణజు, ూజు మరియు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

## శ్రీ దత్తాత్రి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 24: బ్రహ్మేశ్వర్ తండాలో కన్నుల పండుగగా శ్రీ దత్తత్రి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం జరిగింది. మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ నేను శివరాత్రి పర్వదినాన ఇక్కడ శివాలయం కు వచ్చినప్పుడు గ్రామస్తులందరూ కలిసి ఇక్కడ నూతన శివాలయ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు ఈ విషయాన్ని నేను లిమన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ జూపల్లి కృష్ణారావు దృష్టికి మరియు దేవాదాయ శాఖ మంత్రి గౌరవనీయురాలు శ్రీమతి కొండా సురేఖ దృష్టికిలి తీసుకువెళ్లాలని ఆలయం యొక్క ఎస్టిమేట్ పనులు కూడా పూర్తయినవని మంజూరు కోసం ప్రయత్నలు జరుగుతున్నవి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనెలు కళ్యాణ్, గ్రామ సర్పంచ్ అశోక్ ఆలయ కమిటీ చైర్మన్ శ్యామ్ రాథోడ్, వైస్ చైర్మన్ నరేందర్, మాజీ జెడ్పిటిసి శంకర్ చౌవాన్, సర్పంచులు దేవేందర్, అగ్గు మారుతి, శ్యామ్ రావు,ఏం సి డైరెక్టర్ అరుణ్, సీనియర్ నాయకులు దత్తురాం మాజీ సర్పంచ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సంతోష్,మాజీ సర్పంచ్ విజయ్, రవి, మిలింద్, సురేష్,రవి,రాజన్న, పోశెట్టి మరియు గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఉన్నారు.

# ఆర్టీసీ ఆస్తులు 'మెగా' పరం చేయడం దుర్మార్గం

## ప్రైవేటీకరణ కుట్రలు ఆపాలి
## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

ఖమ్మం, ఏప్రిల్ 24. ( వాయిస్ టుడే ): రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మెకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని బీజేపీ నాయకులు, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తో కలసి ఖమ్మం ఆర్టీసీ డిపో వద్ద సమ్మె చేస్తున్న కార్మికులకు ఆయన స్వయంగా వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వాలు మారినా ఆర్టీసీ కార్మికుల తలరాతలు మారలేదని, సంస్థను ప్రైవేటీకరించే కుట్రలు ముమ్మరంగా సాగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

1930ల నాటి నిజాం కాలం నుంచి అద్భుతమైన రవాణా వ్యవస్థగా, లాభాల్లో నడిచిన ఏకైక ప్రభుత్వ సంస్థ ఆర్టీసీ అని కొండా గుర్తుచేశారు. బంగారు గుడ్లు పెట్టే బాతు లాంటి ఆర్టీసీని గత కేసీఆర్ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ పాలన అంతమొందడంతో ఆర్టీసీ కష్టాలు తీరుతాయని కార్మికులతో పాటు తాము కూడా ఆశించామని, కానీ ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీని మరింత దిగజార్చుతోందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆర్టీసీ సమస్యలపై గొంతెత్తిన రేవంత్ రెడ్డి, జేఏసీ కోదండరామ్ లాంటి నాయకులు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని మియాపూర్ బస్ డిపో వద్ద ఉన్న సుమారు 50 ఎకరాల విలువైన ఆర్టీసీ భూములను ఎలక్ట్రిక్ బస్సుల ఛార్జింగ్ స్టేషన్ల పేరుతో ప్రైవేట్ సంస్థ అయిన 'మెగా' కృష్ణా రెడ్డికి అప్పగించడం దారుణమని ఆయన ధ్వజమెత్తారు. పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఒక్కో ఎలక్ట్రిక్ బస్సు కొనుగోలుకు రూ. 55 లక్షల భారీ సబ్సిడీ ఇస్తోందని, ఆ నిధులను ఉపయోగించి ఆర్టీసీయే స్వయంగా బస్సులను కొనుగోలు చేసి నడపాలి తప్ప, దాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడం వెనుక ఆంతర్యమేమిటని నిలదీశారు. ఇతర రాష్ట్రాల్లో ఆర్టీసీలే ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నాయని గుర్తుచేశారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనేది కాంగ్రెస్ ప్రభుత్వ పథకమని, దానికి సంబంధించిన పూర్తి ఆర్థిక భారాన్ని ప్రభుత్వమే భరించాలి తప్ప, ఆ ఖర్చును ఆర్టీసీ నెత్తిన రుద్దడం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లాంటి వారు ఇక్కడే ఉన్నా.. ఆర్టీసీ కార్మికుల సమ్మెను, వారి సమస్యలను ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రయాణికుల ప్రాణాలను సురక్షితంగా గమ్యం చేర్చడం కోసం గుండెపోటు వచ్చినా స్టీరింగ్ వదలకుండా ప్రాణాలు అర్పించిన గొప్ప నిబద్ధత ఆర్టీసీ డ్రైవర్ల సొంతమని ఆయన కొనియాడారు. కార్మికులు అధైర్యపడవద్దని, వారు తమ న్యాయమైన డిమాండ్లు సాధించుకునే వరకు బీజేపీ అండగా నిలబడి పోరాడుతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, పార్టీ రాష్ట్ర నాయకులు గోంగూర వెంకటేశ్వరరావు ,రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి వాకదానీ పుల్లారావు యాదవ్, మందడపు సుబ్బారావు, మేకల నాగేందర్, గుత్తా వెంకటేశ్వర్లు , వేరెల్లి రాజేష్ , రవి రాథోడ్, నకరికంటి వీరభద్రం,రవి గౌడ్ , ధనియాకుల వెంకటనారాయణ, ,బోయినపల్లి చంద్రశేఖర్ , బోయినపల్లి సురేష్, కందుల శ్రీకృష్ణ , గుత్తా వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం వెంటనే చర్చలు ప్రారంభించి వారి సమస్యలను పరిష్కరించాలి.

### బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి.చంద్రశేఖర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 24: తమ హక్కుల సాధన కోసం సమ్మె చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వెంటనే స్పందించి చర్చలు ప్రారంభించి వారి సమస్యలను పరిష్కరించాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ తమ హక్కులను సాధించుకునేందుకు పోరాటంలో భాగంగా అసువులుబాసిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వారి కుటుంబానికి అన్ని రకాలుగా ప్రభుత్వం చేయూతని అందించాలని చెప్పి ఆయన డిమాండ్ చేశారు.

## 14 ఏళ్ల అంపాపురం గ్రామ వాసుల కలను సహకారం చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలో గత 14 ఏళ్లుగా చుక్క నీరు లేక వెలవెలబోతున్న మూడు చెరువులకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పూర్వ వైభవం తీసుకొచ్చారు. గ్రామంలోని మూడు చెరువులు ఎండిపోవడంతో ప్రజలు, పశువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించిన ఆయన, ఇటీవల నిర్వహించిన ప్రజాదర్బార్‌లో గ్రామస్తులు సమస్యను తెలియజేయగానే తక్షణమే స్పందించి ఏలూరు కాలువ నుంచి వచ్చే కోడు కాలువను యుద్ధ ప్రాతిపదికన సరిచేసి మూడు చెరువుల్లోకి నీటిని విడుదల చేయించారు. పోలవరం కాలువ సమీపంలో ఉన్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల ఇన్నేళ్లుగా చెరువులకు నీరు రాక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. వేసవికాలంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే సమయంలో తీసుకున్న ఈ చర్యతో గ్రామంలోని సుమారు మూడు వేల పశువులకు, రైతులకు, ప్రజలకు ఉపశమనం లభించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పనితీరుపై మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన రావుతో పాటు గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తూ, కూటమి ప్రభుత్వం సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

## ఆర్టీసీ సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఐ ఎఫ్ టీ యు నిరసన

### ఆత్మహత్యలు కాదు పోరాడి సాధించుకుందాం కార్మిక వర్గానికి ఎం.హరిత పిలుపు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 24: ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నదనీ, వెంటనే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి సమ్మెను నివారించాలని డిమాండ్ చేస్తూ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా లికుబీర్ మండల కేంద్రం లో ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా లిఐ ఎఫ్ టీ యు నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిత మాట్లాడుతూ..ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని కలిగి ఉన్నదని, ప్రజా శ్రేయస్సు రాష్ట్ర ప్రయోజనాల దృష్టిలో పెట్టుకుని సమ్మెలో ఉన్న కార్మికులకు నాయకత్వం వహిస్తున్న కార్మిక సంఘాల జేఏసీ నాయకత్వాన్ని చర్చకు ఆహ్వానించి కార్మికుల డిమాండ్ల పరిష్కారం దిశగా ఆలోచించే స్థితిలో ప్రభుత్వ ఉన్నట్లు గా కనపడడం లేదన్నారు. సమ్మె ప్రారంభమైన రెండవ రోజునే తమ డిమాండ్ల పరిష్కారం కోసం వరంగల్ జిల్లా నర్సంపేటలో ఒక డ్రైవరు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం కు చెందిన భద్రాచలం డిపో డ్రైవరు గడ్డి మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఆర్టీసీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ కార్మికుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఐ ఎఫ్ టీ యు డిమాండ్ చేస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని లేని పక్షంలో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో ధాన్యం తడిసి రైతుల ఆవేదన

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 24: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల పరిసరాలలో శుక్రవారం మెరుపులతో మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో సారంగాపూర్ మార్కెట్ లో నిల్వ ఉంచిన జొన్నలు మొక్కజొన్నలు ఇతర ధాన్యాలు తడిసిపోయాయి అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కష్టపడి పండించిన పంట కళ్ళముందే తలసిపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## రాయికల్ వాసికి డాక్టరేట్

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్, పట్టణానికి చెందిన ఆదిముల్క సంధ్య ప్రముఖ న్యాయవాది లింగంపల్లి సురేష్ సతీమణి ఆమె ఫార్మసీ లో పి హెచ్ డి పూర్తి చేశారు తన ఇంటర్మీడియట్ చదువుతున్నా సమయంలో ఎంసెట్ లో మెడిసిన్ సీటు రాకపోవడంతో నిరాశ పడకుండ డాక్టరేట్ పొందాలనే లక్ష్యంతో బి. ఫార్మసీ డిగ్రీ ని వరంగల్ లోని కేర్ కళాశాలలో చేసి ఉత్తీర్ణత పొంది , హన్మకొండ లోని వాగ్దేవి కళాశాలలో పీజీ ఎం ఫార్మసీ పూర్తి చేశారు తర్వాత 2018 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్శిటీ లో పి హెచ్ డి ప్రవేశ పరీక్ష లో అర్హత సాధించి పిహెచ్ డి స్కాలర్ గా సూపర్ వైసర్ అయినా ప్రొపెసర్ రాజారావు కో సూపర్ వైసర్ కుసుమ ల పర్యవేక్షణలో పిహెచ్ డి పూర్తీ చెయ్యడంతో డాక్టర్ సంధ్యను పలువురు అభినందించారు .ఇట్టి సందర్భంగా ఆమె మాట్లాడుతు ఎన్నో ఇబ్బందులను ఉన్నప్పటికిని తన ఆత్మవిశ్వాసాన్ని కోల్పో కుండ తన భర్త మరియు కుటుంబ సభ్యుల సహకారంతో పిహెచ్ డి పూర్తి చేసానని తెలిపాడు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

# విద్యార్హత ధృవీకరణ పత్రాలు అందజేత

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు గత పది సంవత్సరాలుగా అసిస్టెంట్ ఎలక్ట్రిషన్,హోమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్,టు వీలర్ బైక్ మెకానిక్ కోర్సుల్లో సుమారు 2100 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత ఉపాధి శిక్షణ అందించగా,1500 మంది ఈ కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు పొందారని ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.మహేష్ తెలిపారు. యువతను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ...శిక్షణ పూర్తి చేసుకున్న యువతులు ఇంటి దగ్గర వైద్య సేవలు అందించడం వారి వృత్తి నిబద్ధతకు నిదర్శనమని,ఉన్న భూములమ్మి చదివి ఉద్యోగం లేక ఊర్లల్లో తిరిగే పరిస్థితులు ఉన్నాయని,ఈరోజుల్లో యువత మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని,దేశంలో అత్యధికంగా పంజాబ్ లో డ్రగ్స్ కి యువత అలవాటు పడ్డారని,పాకిస్తాన్ డ్రోన్ ల ద్వారా మన దేశానికి మాదకద్రవ్యాలను సరఫరా చేస్తుందని,దేశ యువతను పక్కదారి పట్టించే కుట్ర జరుగుతుందని,అలాంటి అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోవడానికి రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిఘా వ్యవస్థను (ఈగల్)ను ఏర్పాటు చేశారని,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి,వసుదైక కుటుంబాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

జగన్నాథ్ పూర్-బోర్నపల్లి మధ్యన బ్రిడ్జి నిర్మాణ నిధుల కేటాయింపులో తన వంతుగా కృషి చేయాలని విద్యాసాగర్ రావు ను ఎమ్మెల్యే కోరారు. శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతకు గతంలో నీటి కొరతను తీర్చేందుకు శిక్షణా కేంద్రం వద్ద బోర్ ను ఏర్పాటు చేశామని, హాస్టల్ వసతికి తనవంతుగా 30 లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు నిధుల నుండి ప్రహరీ కూడా నిర్మాణానికి 35 లక్షల నిధులు మంజూరు కావడం ఆనందంగా ఉందని,ఇట్టి పనులను స్థానిక మున్సిపల్ చైర్మన్ త్వరితగతిన ప్రారంభించే ఏర్పాట్లు చేయాలని సూచించారు.అనంతరం ఆయా కోర్సుల్లో శిక్షణ పొందిన యువతీ, యువకులకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. భారతదేశంలో యువత ఒక టెక్నీషియన్ గా జీవితాన్ని ప్రారంభించి, సైంటిస్ట్ గా ఎదిగే అవకాశం ఉందని,శ్రమ శక్తిని బయటకు తీసుకురావాలనే ఉద్దేశంతోనే స్వయం ఉపాధి కోర్సులను అందిస్తున్నారని, యువత శ్రమశక్తిని బయటకు తీసుకొని వస్తేనే భారతదేశం విశ్వ గురువుగా మారుతుందని, చేతివృత్తులు, రైతుల శ్రమశక్తి ద్వారా భారతదేశం ఒకప్పుడు ప్రపంచంలో అత్యధిక ధనిక దేశంగా ఉండేదని,దండయాత్రల వల్ల నష్టపోయామని,ఇప్పుడు మన శ్రమశక్తి వల్ల తిరిగి ధనిక దేశంగా మారుతున్నారు.గొప్ప గొప్ప చదువులు చదివి ఉద్యోగాలు రాక చెడు వ్యసనాలకు బానిసలుగా మారడం కన్నా, స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉపాధి పొందాలని, చేతివృత్తులతో, శ్రమ శక్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ సంస్థలు సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద 2 శాతం డబ్బులు చట్టపరంగా సేవా కార్యక్రమాలకు ఇవ్వాల్సి ఉంటుందని,వ్యక్తిగత బాధ్యతగా ఆయా సంస్థలు ప్రతి మండలంలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.యుద్ధాల వల్ల18 సంవత్సరాలు చెల్ల చెదురుగా ఉన్న ఒక చిన్న దేశం వారి రాజ్యాంగంలో భారతదేశ సౌభ్రాంతుత్వం వల్ల మన దేశానికి ఒక పేజీని కేటాయించి గౌరవించిందని అన్నారు.పేషంట్ కేర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాల కంటే అసిస్టెంట్ డాక్టర్‌గా బిరుదు ఇవ్వాలని అన్నారు.

అనంతరం ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రచారక్ లింగం శ్రీధర్ జి..మాట్లాడుతూ జీఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్,జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వంటి సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం గొప్ప సేవ అని కొనియాడారు.పది సంవత్సరాలుగా మండల స్థాయిలోనే ఈ కార్యక్రమాలు కొనసాగడం ప్రశంసనీయం అన్నారు.స్వామి వివేకానంద ఆలోచనలను ఉదహరిస్తూ,తనకోసం మాత్రమే కాకుండా ఇతరుల కోసం జీవించే వారే నిజంగా జీవిస్తున్నారని చెప్పారు.శిక్షణ పొందుతున్న యువత తమ పనిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవగా భావించి,పూర్తి నిబద్ధతతో చేయాలని సూచించారు.ఏ పని చేసినా 100 శాతం శ్రద్ధతో చేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని,సమాజానికి ఉపయోగపడే విధంగా తమ నైపుణ్యాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే ఈ శిక్షణ అవకాశాలను మరింత మందికి తెలియజేసి, సమాజంలో సేవా భావం పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఇన్చార్జి ఏ.ఎం రాజురెడ్డి, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్,ఆర్గనైజర్లు రఘుపతి, విజయ, శ్రీకాంత్, శ్యామల, దొరసాని, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి,కృష్ణవేణి,వనిత పాల్గొన్నారు.

## శంకర్ గౌడ్ మరణం కాంగ్రెస్ ప్రభుత్వ హత్య!

**ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తోంది..**
**ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే**
**మాజీ ఛీఫ్ వీప్ దాస్యం వినయ్ భాస్కర్**

### బీఆర్ఎస్ పార్టీ కొవ్వొత్తుల ర్యాలీ..ప్రభుత్వం,సీఎం దిష్టిబొమ్మ దగ్ధం..

హనుమకొండ,వాయిస్ టుడే: ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మరణం కాంగ్రెస్ ప్రభుత్వ హత్యేనని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,మాజీ శాసనసభ్యులు,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. శంకర్ గౌడ్ ఆత్మహత్య నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులకు సంఘీభావంగా దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నక్కలగుట్ట జంక్షన్ నుంచి ఆదాలత్‌లోని అమరవీరుల స్తూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఇప్పటికే పలువురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలు చేశారని..వారి ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తోందని,అధికారంలోకి వచ్చేందుకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి ఇప్పుడు మాత్రం హామీ అమలును విస్మరించిందని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు 41 రోజుల ముందే సమ్మె నోటీసులు ఇచ్చినా ఈ ప్రభుత్వం కనీసం స్పందించలేదని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను కేసీఆర్ 90% పూర్తి చేశారని,ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు.

# బలహీన వర్గాలకు జనాభా శాతం ఎందుకు తగ్గింది?

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు రిబ్బన్ కటింగ్ పరిమితం

## బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి

రాయికల్( వాయిస్ టుడే) : రాయికల్ పట్టణంలో కొయ్యాడి మహిపాల్ రెడ్డి నివాసంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు ఇట్టి సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యమ నేత బిసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ జగిత్యాల బహిరంగ సభ సమావేశంలో టిఆర్ఎస్ శ్రేణులు , కెసిఆర్ అభిమానులు నా సహచరులు రైతులు దళిత బలహీన వర్గాల వారు తరలి రావడం శుభ పరిణామంగా పరిగణిస్తున్నాం. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతాంగానికి రైతు బంధు పథకాన్ని ప్రవేశపెడితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 15000 ఇస్తామని ఇప్పుడు రెండో ఎకరలకే పరిమితం చేశారు జగిత్యాల లో సభ పెడితే ముఖ్యమంత్రి మేడిగడ్డ వద్ద సభ నిర్వహింప జేసి రెండెకరాల వారికి రైతు బంధు ప్రకటించారు.

గతంలో వరి మొక్క జొన్నలను ఏ విధమైన అంశం లేకుండా కొనుగోలు చేశారు ఇప్పుడు మొక్క జొన్నను ఎకరాకు 25 కింటలకు పరిమితం చేశారు. అది కూడా యాప్ లో నమోదు చేస్తేనే కొనుగోలు చేస్తామన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేయడం లేదు. 25 క్వింటాళ్ల లిమిట్ వల్ల మద్దతు ధర 2400 ఉంటే బయట అమ్ముకుంటే 1800 ఇస్తున్నారు అంటే క్వింటాలకు 600 చొప్పున ఎకరానా 6000 రూపాయలు రైతులు నష్టపోతున్నారు. రైతు భరోసా ఇచ్చిన 6 వేల రూపాయలు అటే వెళ్ళిపోతున్నాయి పోర్టల్ లో నమోదు కాని వ్యక్తి పూర్తిగా పోతున్నాయి.

రుణమాఫీ ఆశించిన స్థాయిలో జరగలేదు

రైతు భరోసా కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమైంది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేవలం రిబ్బన్ కటింగ్ కు మాత్రమే సరిపోతున్నది. ఎరువుల కొరకు కొత్తగా యాప్ తీసుకొచ్చినారు కావాలంటే ఫోన్ ఉండాలి యూరియా అనేది కేవలం వ్యవసాయానికి ఉపయోగించుకునేది తప్ప ఇతర ఇతర ఉపయోగాలకు ఉపయోగించుకునేది కాదు ఎందుకింత ఆంక్షలు పెడుతున్నారో అర్థం కావడం లేదు. ఫ్యాక్స్ కాల పరిమితి ముగిసి సంవత్సర కాలం గడుస్తుంది రైతాంగానికి సంబంధించి ధాన్యం సేకరణ కానీ ఎరువుల పంపిణీ కానీ ఇవన్నీ పర్యవేక్షించేది ఫ్యాక్స్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 40% రిజర్వేషన్లు కల్పిస్తామని అన్నారు. గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి పారదర్శకంగా 100% ఫలితం ఇచ్చే విధంగా గణాంకాలు చేపట్టబడ్డాయి. సమగ్ర కుటుంబ సర్వేలో బలహీనవర్గాలు 51% ఉండే అది ఈరోజు 46% పరిమితమైంది ఈ 5 శాతం ఎక్కడికి పోయింది. సమాజంలో జనాభా సమాంతరంగా పెరుగుదల ఉంటది మరి బలహీన వర్గాల వరకు వచ్చేసరికి ఎలా తగ్గింది.

### ఇదేనా కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు చేకూర్చే ప్రయోజనం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు దోబూచులాడుతున్నాయి. ఆనాడు కేసీఆర్ గొర్ల కాపరులకు గొర్ల పంపిణీ చేశారు. ముదిరాజ్ గంగపుత్ర లో మత్స్య సంపదపై ఆధారపడి పని చేసేవారు అప్పుడు గత బి ఆర్ ఎస్ చేప పిల్లల పంపిణీ చేసేవారు కనుమరుగు అయ్యింది. 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకపోవడం మీ వైఫల్యం అయితే కారణం ఎవరిమీద నెట్టిన ఈ 5% తరుగుదలకు రేవంత్ రెడ్డి బాధ్యుడు. సొసైటీ ఎన్నికలకు వచ్చేసరికి నామినేట్ చేస్తానని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నది అంటే మళ్లీ నీ కాంగ్రెస్ తాబేదారులకు పట్టంకట్టే ప్రయత్నం చేస్తున్నావు. మార్కెట్ కమిటీ నీ అనుచర వర్గం కు పట్టేం కడుతున్నావు కనీసం సొసైటీ అయిన పారదర్శకంగా ఎన్నికల ద్వారా ఎంపిక కాబడినట్టయితే ఎంపికైన ప్రతినిధులు జవాబు దారిగా ఉంటారు. ధాన్యం సేకరణలో కానీ వ్యవసాయ ఉత్పత్తి సేకరణలో ఎరువుల పంపిణీలో కానీ విత్తన పంపిణీ కానీ జవాబు దారిగా ఉంటుంది.

నామినేటెడ్ అయ్యేవాడు రైతుకు సంబంధం లేకుండా పైకెళ్ళి జీవో ద్వారా దిగుమతి అవుతుండు. అలాంటి వారు రైతులకు ఎలా జవాబు దారిగా ఉంటారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ రైతుకు సాగునీరు కల్పన కొరకు కేసిఆర్ గారు వారి దూర దృష్టితో నిర్వహణ చేస్తే మేడిగడ్డ రెండు పిల్లర్లు కుంగిపోయినాయి కుంగిపోయిన పిల్లర్లకు మరమ్మత్తులు చేయాలన వద్ద కెసిఆర్ గారిని దోషిగా ఎత్తిచూపే ప్రయత్నం తప్ప తెలంగాణ రాష్ట్ర జీవనాధారం రైతాంగానికి

30 మాసాల నుండి లాగుతా ఉన్నారు ఇవ్వాళ గోష్ కమిషన్ నివేదిక అనేది నిరాధారం అయిపోయింది. హైకోర్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు అయింది. ఇప్పటికి అయిన కొంత వాస్తవానికిరా మేడిగడ్డ పునరుద్ధరణ 30 మాసాలు గడిచింది మిగిలింది 30 మాసాలు ఉన్నది. రాష్ట్ర ప్రయోజనాలు మనకు ప్రధానం రైతాంగ ప్రయోజనాలు మనకు ప్రధానం మీ ఎన్నికల ప్రణాళిక మీరు చదువుకోండి. 2 ఎకరాలకు రైతు బంధు వేస్తే 10 ఎకరాలు సాగు చేసే వారి పరిస్థితి ఏంటి. అందరికి కాకుండా కనీసం సాగు చేసేవారికి అయినా రైతు బంధు కల్పించండి సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు పురపాలక సంఘం చైర్మన్ రవీందర్ మల్లేశం ,శ్రీధర్ రెడ్డి రాజ రెడ్డి మహిపాల్ రెడ్డి రాణి,హరీష్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

### - అంబరాన్నంటిన సాంస్కృతిక కార్యక్రమాలు

రాయికల్( వాయిస్ టుడే): ప్రగతి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. పాఠశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది. ఈ వేడుకలో భాగంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించి,వారికి మెమెంటోలు అందజేసింది. ఉపాధ్యా యుల సేవలను ప్రశంసిస్తూ వారి కృషిని కొనియాడింది.2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక పరీక్ష ఫలితాలను కూడా ఈ సందర్భంగా ప్రకటించారు. నర్సరీ నుండి 9వ తరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఇక యూకేజీ విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాలలో కూడా ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

## భారతీయ జనతా పార్టీ (బిజెపి) మండల స్థాయి శిక్షణ తరగతులు

### పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్

ఝరాసంగం ఏప్రిల్ 23 (వాయిస్ టుడే): జహీరాబాద్ పట్టణంలోని స్థానిక జాగృతి డిగ్రీ కళాశాలలో అసెంబ్లీ పలు మండలాల ప్రశిక్షణ తరగతులు ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఓ శ్రీనివాస్ రెడ్డి మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు విజయ మోహన్ రెడ్డి రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ముఖ్య అతిథి ఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం, బిజెపి చరిత్ర వికాసం సైద్ధాంతిక భూమిక భూస్థాయిలో చేయాల్సిన కార్యక్రమాలు పార్టీ చరిత్ర, ప్రపంచంలో భారత పాత్ర, ఏకత్వ మానవ దర్శనం మరియు సోషల్ మీడియా వినియోగం, వంటి అంశాలపై కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వంలో చిట్టచివరి స్థాయికి ప్రజలకు పతకాలు అందించడం దేశం పలు రంగాలో అభివృద్ధి చెందడం వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాజశేఖరరెడ్డి, నౌబాద్ జగన్నాథ్, జిల్లా ఉపాధ్యక్షులు గొల్లభాస్కర్, సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, సుదీర్ బండారి, కిష్టన్న, మరియు వివిధ మండలాల అధ్యక్షులు వైద్యనాథ్, మల్లేష్, బంటు విశ్వనాథ్, ఎంజి దుర్గయ్య, జిల్లా నాయకులు నెలవలం జగన్, జగన్నాథ్ హిందూస్, శంకర్ రెడ్డి, అరుణ్, మరియు మండల నాయకులు రవి, పాండు, నరేష్, ఉమేష్ లాల్, రూప్సింగ్, మధు, నర్సిములు, వంశి వర్ధన్ రెడ్డి, బీమ్, శ్రీకాంత్, విజయ్ రామ్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసు నిందితులు అరెస్ట్

మహబూబ్నగర్ జిల్లా ఏప్రిల్ 24 (వాయిస్ టుడే): మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు నమోదైన క్రైమ్ నం.181/2026 కు సంబంధించిన దొంగతనం కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. 04-04-2026 అర్ధరాత్రి సమయంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ, పిస్తా హౌస్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితుడు శ్యామసుందర చారి, మహబూబ్‌నగర్ నివాసి. ఈ కేసులో నిందితులు, కిరణ్ పాటిల్ అలియాస్ బాక్సర్, తండ్రి బాబు శెట్టి, కర్ణాటక వాసి, మహమ్మద్ షేక్, తండ్రి మహమ్మద్ గౌస్, మహమ్మద్ సోహైల్, తండ్రి మహమ్మద్ అసాద్ ఖాన్, హైదరాబాద్ వాసులు. నిందితుడు మహమ్మద్ సోహైల్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పోలీసుల దర్యాప్తులో నిందితులు ఇంట్లోకి చొరబడి బంగారు మరియు వెండి ఆభరణాలను దొంగిలించినట్లు గుర్తించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆస్తులు, బంగారు చైన్ 3 గ్రాములు, బంగారు బంగిల్ 10 గ్రాములు, బంగారు ఉంగరాలు మొత్తం సుమారు 22 గ్రాములు, మాంగల్యము 3 గ్రాములు, వెండి కాళ్లగజ్జెలు 64 గ్రాములు, వెండి మొలతాడు 14 గ్రాములు, లక్ష్మీదేవి వెండి విగ్రహం 84 గ్రాములు. మొత్తం విలువ సుమారు రూ.1,40,000. అదనంగా నిందితుల వద్ద నుండి మల్టీపర్పస్ టూల్ కిట్, పిక్కాక్స్, చిసెల్స్, కట్టింగ్ ప్లయర్, స్క్రూడ్రైవర్, కత్తులు, మొబైల్ ఫోన్లు రెండు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసు నమోదు చేసిన అనంతరం జిల్లా ఎస్పీ డి.జానకి, మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.శుక్రవారం ఉదయం జడ్చర్ల బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా బ్యాగ్‌తో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా,వారు నేరాన్ని ఒప్పుకొని, వారి వద్ద నుండి స్వాధీనం పంచనామాలు నమోదు చేయబడినవి. ఈ కేసులో ఏ1 మరియు ఏ2 నిందితులను అరెస్ట్ చేయగా, ఏ3 నిందితుడు మహమ్మద్ సోహైల్ పరారీలో ఉన్నాడు. అరెస్ట్ చేసిన నిందితులను తదుపరి విచారణ నిమిత్తం జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. ఈ కేసు పాల్గొన్న అధికారులు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు నాగార్జున గౌడ్, కృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్లు చంద్ర మోహన్, విజయ్ కుమార్, రమేష్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, హెచ్‌సీ 2000 పవన్ గౌడ్, పీసీ 2198 మహేందర్, పీసీ 1467 వెంకట్ రాములు, పీసీ 3605 శ్రీను, సీసీఎస్ పీసీ అక్రం, ఏఆర్‌పీసీ రవీందర్ తదితరులను పాల్గొన్నారు.

## నేడు నర్సాపూర్‌కు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి రాక

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా

నర్సాపూర్ (వాయిస్ టుడే) : నర్సాపూర్ పరిధిలో గలలసాయి కృష్ణ గార్డెన్లో షాది ముబారక్ కళ్యాణ్ లక్ష్మి తదితర కార్యక్రమాలు ప్రారంభించడానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గుప్తా అన్నారు ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ శివంపేట మండల్ కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున వచ్చి విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**